THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd. 1926 | 100038 | సంపాదకులు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. | Regd. No. H. 92

సంపుటి: 18 సంచిక: 307 ** హైదరాబాద్ శుక్రవారం, 24-12-1965 ** 4 పేజీలు 7 పైసలు

గోలకొండ పత్రిక చందారేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
విడిభాగపు	7 పైసలు
ఆదివారం సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

పాకిస్తాన్‌కు యు.ఎస్. నిరపరాధ సైనికులు

విడుదలకు భారత ప్రభుత్వ సమ్మతి

న్యూఢిల్లీ, డిసెంబర్ 23

ఇండియా-పాకిస్తాన్ సాయుధ సంఘర్షణను పురస్కరించుకొని భారత ప్రభుత్వం తన అదుపులోనికి తీసుకున్నట్టి పాకిస్తాన్‌కు నిరపరాధులయ్యే అమెరికన్ సైనికులను విడుదలచేయడానికి ప్రభుత్వం అంగీకరించింది. ఈ సైనికుల విడుదలకు యు.ఎస్. ప్రభుత్వం అభ్యర్థించింది. భారత ప్రభుత్వం ఏయే సైనికుల విడుదల చేయాలో తెలుపవలసినదిగా యు. ఎస్. ప్రభుత్వాన్ని కోరింది. భారత ప్రభుత్వం నిరపరాధులుగా తీసుకునే ఈచర్య పాకిస్తాన్ గూడా తానుస్వాధీనపరచుకున్న ఇండియాకు చెందిన అయ్యే సామాన్య విడుదలకు దోహదం ఇవ్వగలదని ఆశిస్తున్నది.

కృష్ణా గోదావరి డెల్టా ప్రాంతాలలో వరదల నివారణ

రు. 15 కోట్ల ఖర్చుతో వివిధ చర్యలు తీసుకొనడానికి సిఫార్సు

బుడమేరు, తమ్మిలేరు, రమ్మిలేరువద్ద రిజర్వాయర్ల నిర్మాణానికి సూచన

విజయవాడ, డిసెం 23

కృష్ణా ప్రాంతాలలో ఉన్న కృష్ణా, గోదావరి, బుడమేరు జిల్లాలలో వరదలను నివారించే నిమిత్తం వరదల నిపుణుల కమిటీ రాష్ట్ర ప్రభుత్వానికి వివిధ సూచనలను చేసింది.

వరద నివారణ కార్యక్రమాలకు దాదాపు రు. 15 కోట్లు ఖర్చు కాగలవని అంచనా వేశారు. అయితే ఈ మొత్తాన్ని ఆయా ప్రాంతాల అవసరాలకు తగినట్లు కొన్ని సంవత్సరాలపాటు నిర్వహించవలసిన కార్యక్రమాలపై వంతుల వారీగా ఖర్చు పెట్టవలసి ఉటుందని ఈకమిటీ సిఫార్సు చేసింది.

పై మూడు జిల్లాలలో వరదల నివారణకోసం ఒకసమగ్రమైన ప్రణాళికను రూపొందించే నిమిత్తం నీటిపారుదల, విద్యుచ్ఛక్తి మంత్రిత్వ శాఖపై కమిటీని నియమించింది. ఈ మూడు జిల్లాలలో ప్రధానముగా బుడమేరు, తమ్మిలేరు, ఎర్రకాలువ నదుల వలన వరదలు వస్తున్నాయి.

ఈ నిపుణుల కమిటీ, నివేదికకు నేడు కేంద్ర నీటి పారుదల-విద్యుచ్ఛక్తి శాఖామంత్రి డా॥ కె. యల్. రావు సమక్షంలో చేశారు.

కమిటీ సభ్యులు సిఫార్సులు చేసే ముందు డెల్టాప్రదేశంలోని వరదలవల్ల దెబ్బతిన్న ప్రాంతాలలో పర్యటించారు. ఆ ప్రాంతాల పరిశీలన తర్వాత పూనాలోవున్న కేంద్ర నీటి సరియు విద్యుచ్ఛక్తి—పరిశోధన కేంద్రాన్ని కూడా వారుసందర్శించారు ఆ కేంద్రములో వరదల నివారణకోసం చేయబడిన ప్రయోగాలను వారు అధ్యయనం చేశారు

ప్రస్తుతం విజయవాడలో రెండు రోజులపాటు పర్యటిస్తున్న ఉపరాష్ట్రపతి డా॥ జాకీర్ హుస్సేన్ కృష్ణా డెల్టాలోని పరిస్థితులను చూడడానికి వెడుతారు.

యేటా వరదలవల్ల 90వేల ఎకరాల భూమికి దెబ్బ

కృష్ణా డెల్టా ప్రాంతములో గత పదేళ్ళుగా వస్తున్న వరదలముంపువల్ల నగటున యేటా దాదాపు 90వేల ఎకరాల పంట భూమి దెబ్బతింటున్నదని కమిటీ వెల్లడించింది. ప్రతి సంవత్సరం రూ. 27 కోట్ల విలువచేసే 87వేల టన్నుల ధాన్యము వరదల పాలవుతున్నది. ఈ ప్రాంతము 1964 లో ఎన్నడు లేనంతగా వరదలముంపునకు గురి అయిన 2 లక్షల ఎకరాల పంట భూమి దెబ్బతిన్నది. అప్పుడు రూ. 56 కోట్ల విలువచేసే 1.5 లక్షల టన్నుల ధాన్యము నీటిలో మునిగిపోయింది.

ఈ వరదలకు ముఖ్యకారణము కొల్లేరు చెరువులోకి నీరు అత్యధికంగా పారి గట్లుతెంచుకొని ప్రవహించడమే నని కమిటీ అభిప్రాయపడింది.

వరద నివారణ సిఫార్సులు

వరద నిరోధక చర్యల గురించి కమిటీ ఈక్రింది సిఫార్సులు చేసింది.

1 కొల్లేరు ప్రవాహక ప్రాంతములోని పాకేరు నదులలో ముందు వరదలను నివారించాలి.

2 ఉప్పు టేరు గట్లను పెంచడం ద్వారా, పంపింగ్ పద్ధతి ద్వారా కొల్లేరుచెరువులో వరదలను నివారించవచ్చు.

3 ఇంకా ఇతర చర్యలు.

కమిటీ సిఫార్సు చేసిన ముఖ్యమైన చర్యలలో ఒకటి బుడమేరు వద్ద రిజర్వాయరు నిర్మాణం రెండు తమ్మిలేరువద్దవున్న ఎర్రకాలువల్లి రిజర్వాయరులో నీటి నిలువ అధికం చేయడం, మూడు రమ్మిలేరు, గుండేరువద్ద రిజర్వాయర్ల నిర్మాణం మొదలైనవి. ఈరిజర్వాయర్‌లు వరదలను నివారించడంతోపాటు నీటి పారుదలకుకూడా ఉపయోగపడతాయని కమిటీ వివరించింది.

యు.ఎస్. విమానంకూలి 81మంది దక్షిణవియత్‌నామ్ సైనికుల మృతి

సైగాన్, డిసెం 23

ఈనెల 11న సైగాన్‌కు ఈశాన్యంగా 241 మైళ్ళ దూరంలో అమెరికన్ రవాణా విమానం కూలిపడి అందుగల 81మంది దక్షిణవియత్‌నామ్ పారాట్రూపర్ సైనికులు, నల్గురు యు ఎస్. విమానదళ సిబ్బంది చనిపోయారు. ఈ విమానంకొరకు ఇంకా అన్వేషణ కొనసాగుతున్నది. వియత్‌కాంగు గెరిల్లాల స్వాధీనంలోగల పర్వత శిఖరానికి ఈ విమానం గుద్దుకొని కూలిపడిందట.

ఐదుగురు పాక్ సైనికుల నష్టం

జమ్మూ-కాశ్మీర్‌లోని మెంధార్, గలూతి విభాగాలలో

న్యూఢిల్లీ, డిసెం 28

జమ్మూ-కాశ్మీర్‌లోని మెంధార్, గలూతి విభాగాలలో యుద్ధ విరమణ రేఖ దాటి ఈ నెల 21 భారత భూభాగంలోనికి చొచ్చుకొని వచ్చిన పాకిస్తాన్ సైనికులను భారత సైనికులు ఎదుర్కొనగా ఐదుగురు పాకిస్తానీలు చంపబడటమో లేక గాయపరచబడటమో జరిగింది. కెరన్, తిత్వాల్ పూంచ్, అఖ్నూర్ విభాగాలలో భారత స్థావరాలపై పాకిస్తాన్ సైనికులు 21వతేదీన శాల్పులు జరిపారు. లాహోర్ విభాగంలో ఖాసిన్, డోగాయ్, బార్కి, మమ్‌దోత్, ఫజిల్కావద్దగల భారతస్థావరాలపై గూడా పాక్ సైనికులు శాల్పులకు దిగారు.

.....

మాస్కోకు శ్రీ స్వర్ణసింగ్ రాక

మాస్కో, డిసెం 28

భారత విదేశాంగ మంత్రి సర్దార్ స్వర్ణసింగ్ సోవియట్ ప్రభుత్వ ఆహ్వానంపై ఇక్కడికి వచ్చారు.

సాలార్‌జంగ్ మ్యూజియం నడపడానికి లైసెన్స్

నగర పోలీసులు డిమాండు చేశారట

హైదరాబాదు, డిసెం 23

మ్యూజియం నడపడానికి లైసెన్సు సంపాదించుకోవలసిందిగా సాలార్‌జంగ్ మ్యూజియం అధికారులకు నగర పోలీసులు ఆదేశించారట! మ్యూజియం అధికార ప్రతినిధి ఒకరు ఈ విషయం విన్న పత్రికల వారికి తెలియజేస్తూ ఆశ్చర్యం వ్యక్తపరిచారు ఇదిలా ఖాంలార్జి కేందుకు నిరసనం వెలువడుతున్న నినిమాహాలుగాని, వినోద గృహం కాని కాదని ప్రజలందరికీ తెలుసునని ఆయన ప్రస్తావించారు.

పాకిస్తానీ ఆయుధ నిక్షేపం

శ్రీనగర్ సమీపాన లభ్యం

శ్రీనగర్, డిసెం 23

పాకిస్తాన్ ఆయుధ కర్మాగారంలో తయారయినట్లు గుర్తులుగల ఆయుధాలు మందుగుండు సామగ్రిగల రహస్య నిక్షేపంఒకటి పోలీసులు మళ్ళీ బయటపెట్టారు. పాకిస్తాన్ దొరబాటు దారులు ఈ ఆయుధాల నిక్షేపాల్ని వదిలి పరారీఅయి ఉంటారు.

ఇటువంటి ఆయుధ నిక్షేపాలు ఇంకా ఉంటాయని భావింపబడుతున్నది. వాటికయి పోలీసు అధికారులు గాలిస్తున్నారు.

నిన్నదొరికిన ఆయుధ నిక్షేపంలో 303 రైఫిళ్లు, స్టెన్ గన్‌లు, చేతి బాంబులు, ఇతర స్వల్పాయుధాలు ఉన్నాయి. అరెస్టులేమీ జరుగలేదు.

ముందున్న ముసళ్ల పండుగను చిత్తస్థయిర్యంతో ఎదుర్కోవాలి

జాతి అప్రమత్తంగా మెలగాలని ప్రధాని ప్రబోధం; కలకత్తాలో నేతాజీ విగ్రహావిష్కరణ

కలకత్తా, డిసెం 23

వచ్చే మాసాల్లో భారతదేశం చాలా గడ్డుసమస్యల్ని ఎదుర్కోవలసి రావచ్చుకాబట్టి యావత్తుజాతి అత్యంతమైన అప్రమత్తతతో జాగ్రత్తతో వ్యవహరించాలని ప్రధాని శ్రీలాల్ బహద్దరుశాస్త్రి నేడు హెచ్చరించారు. రాజభవనులో ఆయన నేతాజీ సుభాష్‌బోస్ జీవప్రమాణ విగ్రహాన్ని ఆవిష్కరించారు.

ప్రెసిడెంట్ అయూబ్‌తో చర్చలకు తాను తాష్కెంట్ వెళ్తున్న విషయం ప్రస్తావించి ప్రధాని శ్రీలాల్ బహద్దర్ శాస్త్రి సహేతుకమైన సమరసమైన పరిష్కారం సాధించబడగలదనే ఆశాభావంతో తాను వెళ్తున్నాననీ అయినా మన స్వాతంత్ర్యానికి ప్రమాదములేకపోలేదనీ మనపొరుగుదేశాలు కొన్ని మన ప్రగతిపట్ల అసూయాగ్రస్తాలై మనల్ని అలహినవరచ ప్రయత్నిస్తున్నాయని మరువరాదనీపేర్కొన్నారు.

మన సేనలు ఎట్టికవ్వింపుచర్యలకూ పాల్పడక పోయినా చైనా, పాకిస్థానులు మన దేశంమీద కయ్యానికిశాలు దువ్వుతున్నాయి. మనం జాగ్రత్తగా ఉండాలి. భారతదేశ సార్వభౌమాధిపత్యం అనతిక్రమణీయం. ఏమైనాసరే ఎట్టికష్టనష్టాలేర్పడినాసరే మన సమైక్యత, సరిహద్దు సమగ్రత, సార్వభౌమాధిపత్యం పరిరక్షింపబడవలసినదే అని ప్రధాని శ్రీశాస్త్రి పలోధించారు.

సంప్రదింపులకు తాను వెనుకాడేది లేదనీ కాని సంప్రదింపులకు వచ్చేవ్యక్తి హృదయం మారిందన్న దాఖలా అవసరమనీ ఒకవైపు పాకిస్థాన్ యుద్ధవిరమణను ఉల్లంఘిస్తూ మరోవంకశాంతిని గురించి ఉపన్యాసాలివ్వడంలో అర్థము లేదనీ స్నేహపూర్వకంగా ఉభయదేశాలవారూ మనగలిగితే అంతకన్న కావలిందేలేదనీ శ్రీశాస్త్రి అన్నారు.

ఇండో-బర్మా సంబంధాలు

రంగూన్‌కు తాను వెళ్ళిరావడం వల్ల ఇండియా-బర్మా స్నేహ సంబంధాలు ఎంతో అభివృద్ధి చెందాయని ప్రధాని ప్రస్తావించారు. బర్మాలో స్థిరపడిన భారతీయుల సమస్య ఒకటి తలెత్తింది. ఉభయప్రభుత్వాలు సంతృప్తికరంగా ఈ సమస్య పరిష్కారానికి మార్గం లభిస్తుందని ఆశిస్తున్నానని ఆయన అన్నారు. పొరుగు రాజ్యాలతో సత్సంబంధాలు కలిగి ప్రశాంత జీవనం సాగించాలనే భారతదేశం ఆకాంక్ష. జనరల్ నీవిన్‌తో తన చర్చలు సంతృప్తికరంగా సాగాయని ప్రధాని అన్నారు. భారతదేశంవలెనే బర్మా కూడా అలీన విధానంవల్ల విశ్వాసం కలిగిఉందనీ వివాదాలవల్ల ప్రజాలు వహించడం దానికి ఇష్టంలేదనీ బర్మాలో సూచన వ్యవస్థా నిర్మాణానికి కృషి సాగుతున్నదనీ శ్రీ శాస్త్రి పేర్కొన్నారు.

నేతాజీకి శ్రద్ధాంజలి

ప్రధాని శ్రీ శాస్త్రి నేడు నేతాజీకి శ్రద్ధాంజలి అర్పిస్తూ ఆయన గొప్ప విప్లవ వీరుడన్నారు. తన పాంతసుఖాలు తన రక్షణ భద్రత మున్నగు వాటిని లక్ష్యపెట్టక జీవితాన్ని దేశ సముద్ధరణకు అంకితంచేసిన మహనీయుడని ప్రధానినివాళులర్పించారు. అటువంటి నాయకుని మళ్ళీ సృష్టించుకోడం అసాధ్యం. ఒక్కడుగానిలిచి తన ఒక్క చేతిమీద ఆజేయమైన భారత జాతీయ సేనను విదేశాల్లో సమీకరించగలిగిన ఘట్టి ఆయన. బ్రిటిషువారు స్వయంగా మనదేశాన్ని విడిచివెళ్ళరని నేతాజీ గ్రహించాడు. వారిని వెళ్ళగొట్టాలని పూనుకున్నాడు. భారత స్వాతంత్ర్య

(చివరిపేజీ చూడుడు)

18 భాషలలో 200 పాటలు పాడగల సోవియట్ బాలిక

మాస్కో, డిసెం 23

మాస్కోలోని ఒక సంగీత వాద్యబృందము, ఇటీవల, 18 భాషలలో 200 పాటలను పాడగల బాలికచే ప్రదర్శన ఇప్పించారు. ఆపిల్లపేరు ఇర్మా సాఖార్జె అమె వయస్సు 9 సంవత్సరాలు మాత్రమే. మధుర కంఠం మంచి సంగీతజ్ఞానం ఉన్నబాలిక కొత్త పాటలను నేర్చుకోడానికి కొద్ది నిముషాలకంటె ఎక్కువపట్టదు ఇర్మా తన మూడవ ఏటనుంచి పాటలు పాడనారంభించింది.

ప్రస్తుతం ఇర్మా, తన జన్మస్థలమైన తిబిలిసిలోని పిల్లలసంగీత పాఠశాలలో 8వ ఫారం చదువుతోంది.

తాష్కెంట్ చర్చల ఫలితం నీవిన్ ఆశాభావం

శ్రీ శాస్త్రి-నీవిన్‌ల సంయుక్త ప్రకటనలో వివరణ

కలకత్తా, డిసెం 23

తాష్కెంట్ సమావేశం భారత-పాకిస్తాన్ దేశాలమధ్య సత్సంబంధాల సాధనకు తోడ్పడుతుందన్న ఆశాభావాన్ని బర్మా విప్లవ సమిత అధ్యక్షులు నెల్లడించినట్లు నేడిచదల విడుదలయిన ఉభయ నాయకుల సంయుక్త ప్రకటనలో పేర్కొనబడినది.

రష్యా నాయకుల ఆహ్వానముపై తాము తాష్కెంట్ సమావేశానికి వెళ్తున్నట్లు భారత ప్రధాని భారత-పాకిస్తాన్ సంబంధాలు ప్రస్తావనకు వచ్చినప్పుడు జనరల్ నీవిన్‌కు చెప్పారని ఈ ప్రకటనలో పేర్కొనబడింది.

ఉభయదేశాలమధ్య సత్సంబంధాలున్నందుకు వీరిరువురూ సంతోషాన్ని వ్యక్తపరిచారు. ప్రజాజీవితాన్ని మెరుగుపరచుటకు ఉభయ దేశాలూ సోషలిస్టు పద్ధతిపరిశీలనయు పనిచేస్తున్నాయనీ ఇందుకు ఒకరి అనుభవాన్ని రెండవవారు అనుసరించాలన్న అభిప్రాయానికి ఇరువురు నాయకులూ వచ్చారు.

రెండు దేశాల మధ్య వాణిజ్యం పెంపొందింప చేయుటకు విశేషావకాశాలు ఉన్నాయనీ ఇందుకు భారత-బర్మా దేశాలు రెండూ కృషి చేయాలని అభిప్రాయపడినారు

బర్మాలోని భారతీయులు బర్మా నిర్మిస్తున్న సాంఘిక వ్యవస్థా నిర్మాణానికి సహాయపడినంత కాలం వారికి తగిన సదుపాయాలను బర్మా ప్రభుత్వం కలుగజేస్తుందని బర్మా విప్లవసమితి అధ్యక్షులు భారత ప్రధానికి హామీనిచ్చారు. ఉభయప్రజలకూ సుహృద్భావాన్ని ప్రదర్శిస్తే ఈసమస్య అత్యధికముగా పరిష్కారం అవుతుందని ఉభయదేశాలనాయకులూ అభిప్రాయపడినారు.

ఉభయదేశాలూ శాంతికి అంకితమైన సుహృద్భావం పెంపొందుటకు కృషిచేయాలన్న కృత నిశ్చయాన్ని ప్రకటించారు. అలీన విధానసూత్రాలు, శాంతియుత సహజీవన సూత్రాలు యెడల తమ గాఢ విశ్వాసాన్ని వీరిరువురూ స్పష్టంచేశారు. వివాదాలను బలప్రయోగం లేకుండా శాంతియుత సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవాలన్న ఆంకాంక్షను వీరిరువురూ వెల్లడించినట్లు సంయుక్త ప్రకటన తెలుపుచున్నది.

జనరల్ నీవిన్‌కు భారత ప్రధాని ఆహ్వానం

భారత దేశాన్ని సందర్శించవలసిందిగా భారత ప్రధాని శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి ఇచ్చిన ఆహ్వానాన్ని బర్మా విప్లవసమితి అధ్యక్షులు జనరల్ నీవిన్ అంగీకరించినారు.

కలకత్తాలో భారత ప్రధాని

బర్మా పర్యటనను ముగించుకొని భారత ప్రధాన మంత్రి శ్రీలాల్ బహద్దుర్ శాస్త్రి నేటిఉదయం 10-35గంటలకుకలకత్తావిమానాశ్రయంలోదిగారు

విమానాశ్రయంలో పశ్చిమ ప్రతినిధులతో ముచ్చటిస్తూ నీవిన్‌తో తాము జరిపిన చర్చలు రెండు దేశాలు మరింత సన్నిహితము కావటానికి తోడ్పడ్డాయని శ్రీశాస్త్రి చెప్పారు.

బర్మా పర్యటన తమకెంతో సంతృప్తినిచ్చినట్లు వీరు చెప్పారు. బర్మా విప్లవ సమితి అధ్యక్షులు జనరల్ నీవిన్‌తో చర్చలు ముందుగా నిర్ణయించిన ఎజండా ప్రకారము జరుగలేదనీ, ప్రస్తావనకు వచ్చిన విషయాలను చర్చించామని ప్రధాని పత్రికా ప్రతినిధులకు చెప్పారు.

భారత విదేశాంగ మంత్రి అంతత్వరగా స్వదేశం రావటానికి ప్రత్యేక కారణము ఏమీ లేదని పత్రికా ప్రతినిధుల ప్రశ్నకు సమాధానము చెబుతూ వివరించారు.

రష్యా నాయకుల ఆహ్వానముపై భారత విదేశాంగమంత్రి రష్యా వెళ్ళరని, వీరికి రష్యా నాయకుల ఆహ్వానం అంది చాల కాలమైనా, పర్యటన తేదీ నిర్ణయము జరుగలేదని ప్రధాని చెప్పారు. తాము రంగూన్‌లో ఉండగా, భారత విదేశాంగ మంత్రితో సంప్రదించవలసి ఉన్నదని రష్యా నాయకులు తెలియజేశారని, ఆహ్వానాన్ని పురస్కరించుకుని సర్దార్ స్వర్ణసింగ్ రష్యా వెళ్ళారని శ్రీ శాస్త్రి అన్నారు.

యాదగిరి గుట్ట పైగల శ్రీ లక్ష్మీనృసింహస్వామి దేవాలయాన్ని ఈ నెల 20వ తేదీన మద్రాస్ గవర్నర్ శ్రీ జయరామరాజ వడయార్ దర్శించారు.

ఇప్పటికి 7300కిలో గ్రాముల బంగారం లభ్యం

బంగారం బాండ్లకు మదుపు రూపంలోను, రక్షణనిధి విరాళాలకు సేకరణ

పాట్నా, డిసెం 23

యావత్తుదేశం మొత్తంమీద ఇప్పటికి 4889 కిలో గ్రాముల బంగారం మదుపు పెట్టబడినట్లు కేంద్ర డిప్యూటీ ఆర్థిక మంత్రి శ్రీ రామేశ్వరప్రసాదు తెలియజేశారు.

అన్ని రాష్ట్రాల్లోకన్న మహారాష్ట్రలో ఎక్కువ బంగారం మదుపు చేయబడిందనీ మహారాష్ట్రలో మొత్తం 2419 కిలో గ్రాముల బంగారం లభించిందనీ ఆయన అన్నారు.

ఇదిలాకా జాతీయ రక్షణనిధికై ఇప్పటివరకూ 2482 కిలో గ్రాముల బంగారం విరాళంగా ఇవ్వబడింది. ఇందులో 170 కిలో గ్రాములు బిహార్ నుండి లభించాయని కూడా ఆయన తెలియజేశారు.

ప్రభుత్వ అజమాయిషి క్రిందే ప్రాథమిక సెకండరీ విద్యలు

రాష్ట్ర ప్రభుత్వానికి శాసన మండలి సభ్యులు శ్రీ రాఘవాచారి సూచన

హైదరాబాదు, డిసెంబర్ 23

ప్రాథమిక, సెకండరీ విద్యా నిర్వహణను పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్‌ల అధీకరంనుండి ప్రభుత్వం తీసికోవాలని శాసన్లేటివు కౌన్సిలుసభ్యులు శ్రీ వి. వి. రాఘవాచారి సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వం, విద్యావిధానంపై సమగ్రమైన బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టదలచిన నిర్ణయం యెడల వీరు హర్షాన్ని వెలిబుచ్చారు జిల్లా, పంచాయితీ సమితుల స్థాయిలో బోర్డులను ఏర్పరచి, విద్యా నిర్వహణను వాటికప్పగించాలని వీరు సూచించారు. పర్యవేక్షణాధికారాన్ని ప్రభుత్వం తానే ఉంచుకోవాలని, మరెట్టి ఏజన్సీకి అప్పగించకూడదని వీరు కోరారు.

ఈ బిల్లును శాసనసభలో ప్రతిపాదించుటకు ముందే, ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖతోనూ విద్యావేత్తలతోనూ ప్రభుత్వం సంప్రదించాలని కూడా వీరు కోరారు.

గవర్నరుకు విజ్ఞప్తి

విశ్వవిద్యాలయాల సవరణ బిల్లులకు తమ ఆమోదాన్ని తెలుపవలదని శ్రీ రాఘవాచారి రాష్ట్ర గవర్నరుకు విజ్ఞప్తిచేశారు.

విద్యా సంస్థలవారితో చర్చించకుండా, బిల్లును గవర్నరు ఆమోదానికి పంపవలదని వీరు ముఖ్యమంత్రికి విజ్ఞప్తిచేశారు,

గోవా కాంగ్రెసు అధ్యక్షుని ఉదంతంపై మైసూరు ఆర్థిక మంత్రి ప్రకటన

బెంగుళూర్, డిసెంబరు 23

నవంబర్ 29వ తేది నుండి గోవా కాంగ్రెసుఅధ్యక్షులు శ్రీ పురుషోత్తం దాస్ కాంతోడ్కర్ కనిపించక పోవటాన్ని చూచి, తన స్థలంలో ఇది రాజకీయకారణచర్యగా భావిస్తున్నారని మైసూరు ఆర్థికమంత్రి శ్రీరామకృష్ణ హెగ్డే అన్నారు.

తమనెవరో వెంటాడుతున్నట్లు అనుమానముగా వున్నదని, తాను హత్య చేయబడే అవకాశాలు కూడా ఉన్నాయని శ్రీ కాంతోడ్కర్ తమ డైరీలో వ్రాసుకొన్నట్లు కూడా శ్రీ హెగ్డే చెప్పారు.

గోవా భవితవ్యాన్ని గూర్చి శ్రీ కాంతోడ్కర్ తమ భావాలను మార్చుకొనక పోయినట్లయిన, జాతి వినాశకు పట్టినగతే వీరికి పడుతుందని, శ్రీ కాంతోడ్కర్ సోదరునికి ఆకాశరామన్న లేఖ అందినట్లుకూడా మైసూరు ఆర్థిక మంత్రి పత్రికలవారికి చెప్పారు. ఈ లేఖ తమకు యెంతో ఆందోళన కలిగిస్తున్నదని వీరన్నారు.

శ్రీ కాంతోడ్కర్ ఉదంతంపై ప్రతిక్రియ ప్రకటనచేసిన మహారాష్ట్ర హోంమంత్రి రాజకీయ మర్యాదలనుకూడా ఉల్లంఘించారని శాసనశాస్త్రజ్ఞులు వీరుచెప్పారు.

యాభై ఏళ్ళ క్రితం ఇట్లు

ఆధునిక మానవుని యుద్ధ తృష్ణ

హైదరాబాద్, డిసెం 23

ఈ నాడు వివిధ దేశాల ప్రభుత్వాలు సాలీనా 120 వేలమిలియన్ డాలర్లు యుద్ధానికి అయుధ సామగ్రికి (రక్షణ బడ్జెట్లు) ఖర్చుపెట్టుతున్నాయి. సాధారణమైన ఆధునిక ప్రోటో టైప్ బాంబరు విమానం ఖరీదు 2.5 లక్షల ఉపాధ్యాయుల ఒక సంవత్సరం వేతనంతో సరిపోతుంది. లేక ఈ మొత్తంతో నూరేసి పడకలు గల 75 ఆస్పత్రుల నిర్వహణ వచ్చు.

ఈ వివరాలను రక్షణ మంత్రాంగ శాస్త్రీయ సలహాదారు డాక్టర్ ఎస్. భగవంతం నేడు ఇచ్చట ఒక ప్రసంగంలో తెలిపారు. యుద్ధాలకై వ్యయపరచే ఈ ధనంతో మానవ సంక్షేమాన్ని ఎంతగానో పాధించవచ్చన్నారు.

.....

జైపూర్ కాంగ్రెసు మహాసభ ఫిబ్రవరికి వాయిదా?

న్యూఢిల్లీ, డిసెంబర్ 23

జైపూర్‌లో జనవరి 18 నుండి 21 వరకు జరగనున్న కాంగ్రెసు మహాసభలు ఫిబ్రవరి నెలకు మార్చబడ్డాయని తెలుస్తున్నది. డిసెంబర్ 26 న ఒక్కడ సమావేశమయ్యే కాంగ్రెసు కార్యవర్గం ఈ అంశాన్ని పరిశీలిస్తుంది. రేపు ఢిల్లీకి చేరుకుంటున్న ప్రధాని లాల్ బహద్దర్ శాస్త్రి తాష్కెంట్‌లో తాము జరిపే చర్చల వైఖరిని ఈ కార్యవర్గ సమావేశములో తెలుపగలరని భావింపబడుతున్నది. .....

జంట నగరాలలో రేషనింగ్ సర్కిల్ కార్యాలయాలు

హైదరాబాద్, డిసెం 23

జంటనగరాలలో చట్టబద్ధమైన రేషనింగ్ ను పర్యవేక్షించుటకు తెరచిన రేషనింగ్ ఆఫీసులు అధికారుల పేర్లు ఈదిగువ ఇవ్వబడినవి:

జోన్ (1) మలక్‌పేట:- సర్కిల్ ఒకటి అసిస్టెంటు రేషనింగ్ ఆఫీసర్ నియాజుద్దీన్ అహ్మద్ బజాన్ మసి పెట్రోల్ పంపువద్ద 16-8-242 మలక్‌పేట. సర్కిల్ రెండు భాజా మొయిజుద్దీన్ అసిస్టెంటు రేషనింగ్ ఆఫీసర్ బజార్ మంజిల్ పోస్టాఫీసువద్ద దారుషిఫా, మూడవసర్కిల్ కాశీమ్‌నవాజ్ సిటరాజ అయ్యర్ ఇల్లు హిమాయత్ నగర్ కాశీమహల్ హోటలు సమీపంలో, నాలుగవ సర్కిలు ఒమర్ బిన్ అహ్మద్ 21-2-77 గుల్జార్ హౌజ్ లోని కృష్ణాటాకీస్ ఎదురుగా.

జోన్ (2) ఖయిరతాబాద్:-సర్కిల్ ఐదు పి. మురళీధరరావు అసిస్టెంట్ రేషనింగ్ ఆఫీసర్ ఇం. నె. 642/1 గ్రౌండ్ ఫ్లోర్ విజయనగర్ కాలనీ స్వామి వివేకానంద హైస్కూలువెనుక ఆరవ సర్కిల్ సుందరశర్మ అసిస్టెంట్ రేషనింగ్ ఆఫీసర్ 8-8-156 హుమాయత్ నగర్ ఉర్దూహాలు ప్రక్కన 7వ సర్కిల్ గులామ్ అహ్మద్‌ఖాన్ అసిస్టెంట్ రేషనింగు ఆఫీసర్ 6-3-898 సోమాజిగూడా లాల్ బంగ్లా బస్ స్టేజి వెనుక 8వ సర్కిల్ వాసన్ హుసేన్ 12-1-882 ఆసిఫ్ నగర్ నోబుల్ టాకీస్ దెగ్గర.

జోన్ (3) నిజాంబాద్: తొమ్మిదవసర్కిల్ భాస్కరరావు అసిస్టెంట్ రేషనింగ్ ఆఫీసర్ నిజాంబాద్ కంటోన్మెంటు ఫీసు (నిజాంబాద్ రోడ్డు జాంపాండులో) 10వ సర్కిల్ సుల్తాన్ అబ్దుల్ హుసేన్ అసిస్టెంట్ రేషనింగు ఆఫీసర్ లాల్‌పేట ప్యారడైజ్ టాకీసువెనుక 11 వ సర్కిల్ విఠల్ రంగారావు అసిస్టెంట్ రేషనింగ్ ఆఫీసర్ ధర్మశాల మోండాలబాగు (మహాత్మాగాంధి ఆస్పత్రి వద్ద) 12 వ సర్కిల్ మహ్మద్ ఒమర్ అసిస్టెంట్ రేషనింగ్ ఆఫీసర్ లాల్దుమ్మాజ్ బార్ వాడా మౌలాలీ రోడ్డు లాలాగూడా రైల్వే క్రాసింగ్ సమీపంలో

శస్త్ర చికిత్స లేకుండా 24 గంటలలో విశ్రాంతి పొందగలరు

ఒకవేళ మీరు చిన్న తనములో చెడుగా తిరిగినను, లేక వయస్సు కాటిన కారణంగా, బలహీనతగాను, మరియు అనేక విధములుగా సాధారణమైన మందులను తీసుకొనుట వలన రోగము నయముకాక విసుగు చెందిన యెడల ఈ దినమే ప్రఖ్యాతి గాంచిన డా॥ రాయ్ (గవర్నమెంటు రిజిష్టర్డు) కాల విధములైన గుప్త రోగములను నయముచేసిన సెక్సువల్ స్పెషలిస్టు వారిని కలుసుకొని పోగొట్టుకొన్న శక్తిని ఆరోగ్యమును యవ్వనమును మరల 24 గంటలలో పొంది తమ జీవితమును, సుఖవంతము చేసుకొనుడు

నరములయొక్క బలహీనతకు మందులవల్ల నేక విద్యుచ్ఛక్తియంత్రములవలన కూడ బాగుచేయబడును. దీనివలన అతిత్వరలో విశ్రాంతి పొందగలరు.

సంప్రదించు సమయము
ఉ॥ 8 గం॥ 1 గం॥ సా॥ 4 గం॥ 9గం.

రాయ్ మెడికల్ హాల్
1వ అంతస్తు, సెంట్ మేరీస్ రోడ్, మనోహర్ టాకీసు సమీపమున
సికింద్రాబాద్.

16వ సంయుక్త వారం
రామానంద్ సాగర్ వారి
ఆర్జూ
(ఈస్ట్‌మన్ కలర్)

తా: రాజేందర్‌కుమార్, సాధన, ఫిరోజ్‌ఖాన్, నజీమా, నజీర్ హుసేన్, మెహమూద్.

సంగీతం: శంకర్ జైకిషన్

జమ్‌ఖుద్ - హైదరాబాద్
మినర్వా - సికింద్రాబాద్
రోజు 3 ఆటలు. 2-30, 6-00, 9-30

మరియు స్టేట్ లక్ష్మి
వరంగల్ గుల్బర్గా
విజయా లాతూర్
ఎర్రపూర్‌చంద్ అండ్ బదర్స్ రిలీజ్

సెనెగాల్ నిషేధాజ్ఞలు
రొడీషియా విమానాలు, నౌకల ప్రయాణ లపై

డాకర్, డిసెం 28

రొడీషియా విమానాలు ఏవీకూడా సెనెగాల్ భూభాగంమీద ఎగురరాదని నిషేధిస్తూ సెనెగాల్ ప్రభుత్వం నిన్న ప్రకటించింది.

రొడీషియా నౌకలు సెనెగాల్ పోర్టులకు రావడంగాని ప్రాదేశిక జలాల్లో ప్రయాణంచేయడానికిగాని అవకాశాలు కూడా ఇందుచేయబడ్డాయి.

చాంద్ర విశ్వావసు సం॥
పుష్య శుద్ధ విదియ తె 5-16
పూర్వాషాఢ సా 4-22
శ్రవ 1-15 మొ 3-2 వరకు
చంద్రోదయము
(శాలివాహనశకము: 3-10-1887)
24-12-1965 శుక్రవారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

24 డిసెంబరు 1965 శుక్రవారం

అంతరంగిక వ్యవహారాలలో జోక్యం

—(o)—

గడచిన సెప్టెంబరు 21 వ తేదీన ప్రారంభమై మూడు నెలలపాటు జరిగిన ఐక్యరాజ్య సమితి సర్వ ప్రతినిధిసభ యిరువదవ సమావేశము రెండు రోజుల క్రిందట ముగిసినది. ఐక్యరాజ్య సమితి సర్వప్రతినిధిసభ యిరువదవ సమావేశము మూడునెలల కార్యక్రమము తరువాత ముగిసిన సందర్భాన మాట్లాడుచు సమితి అధ్యక్షుడు మిస్టర్ ఫాన్ ఫానీ వివిధ దేశాలకు శాంతి సందేశం యిచ్చినారు. మూడు నెలలపాటు జరిగిన ఐక్యరాజ్య సమితి సర్వ ప్రతినిధిసభ సమావేశములో రెండు ముఖ్యమైన తీర్మానాలు ఆమోదించబడినవి. ఇందులో ఒక తీర్మానము ఒక దేశపు వ్యవహారాలలో మరొక విదేశపు జోక్యానికి, విధ్వంసక చర్యలకు సంబంధించినది; రెండవ తీర్మానము జాతివిచక్షణకు వ్యతిరేకముగా జరుగు సమావేశానికి సంబంధించినట్టిది. ఈ రెండు తీర్మానాలుగూడ ఐక్యరాజసమితి యిరువదవ సమావేశములో అత్యంతచరిత్రాత్మకమైనట్టివి. అయితే యీ రెండింటిలోను మొదటి తీర్మానము మరింతచరిత్రాత్మకమై, ప్రస్తుత అంతర్జాతీయ రాజకీయాలలో అత్యధికమైన ప్రాముఖ్యతను కలిగినట్టిదని చెప్పకతప్పదు.

ఐక్యరాజసమితి సర్వప్రతినిధి సభ ఏకగ్రీవముగా ఆమోదించిన యీ తీర్మానము ఒక దేశపు వ్యవహారలలో మరొక దేశపు జోక్యాన్ని తీవ్రముగాఖండించుచున్నది. ప్రత్యక్షంగాగాని లేక పరోక్షంగాగాని, ఏ కారణము వలనగాని, ఒక దేశపు ఆంతరంగిక మరియు విదేశాంగ వ్యవహారాలలో జోక్యము కలిగించుకొనడానికి మరొక దేశానికి హక్కులేదని ఐక్యరాజ సమితి సర్వ ప్రతినిధిసభ ఆమోదించిన యీ తీర్మానము స్పష్టీకరించుచున్నది. ఐక్యరాజ్యసమితి యిరువది సంవత్సరాల చరిత్రలోనే యిది చాలముఖ్యమయిన తీర్మానమని చెప్పకతప్పదు. ఒక దేశపు ప్రత్యేకించి ఒక పొరుగు దేశపు ఆంతరంగిక వ్యవహారాలలో మరొక దేశము తలదూర్చడము వలననే మిక్కిలి క్లిష్టమయిన అంతర్జాతీయ సమస్యలు, సాయుధ సంఘర్షణలు ఉత్పన్నమయి అంతర్జాతీయ శాంతికి విఘాతము కలుగుచున్నది. ఒక దేశపువ్యవహారాలలోమరొక దేశము జోక్యము కలిగించుకొనకపోయినచో నిజానికి యే సమస్యగూడ పరిష్కారము కాకుండా మిగిలిపోదు. ఈ ఉద్దేశ్యముతోనే భారత దేశము గడచిన పదునెనిమిది సంవత్సరాలనుండి ఒక దేశము మరొక దేశపు ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యము కలిగించుకొనడానికి ప్రబోధించుచున్నది; మన విదేశాంగ విధానములో యిదొక ముఖ్యమైన అంశము.

ఇంకొక దేశపు వ్యవహారాలలో సాయుధ రూపముగా జోక్యము కలిగించుకొనుటను, లేక మరేయితర రూపములో గాని యింకొక దేశపు సార్వభౌమాధికారానికి వ్యతిరేకముగా బెదరింపులు చేయడాన్ని ఐక్యరాజ్యసమితి మొన్నచేసిన యీ తీర్మానము ఖండించుచున్నది. అంతేకాదు ఒకదేశములోని ప్రభుత్వాన్ని కూలదోయడానికి గాని లేక వేరే ఉద్దేశ్యముతో గాని ఆదేశములో యెటువంటి విధ్వంసక చర్యలు జరుపడానికి కైనా మరొకదేశము హక్కు కలిగిలేదనిగూడ యీ తీర్మానము విశదము చేయుచున్నది. మన భూభాగమయిన కాశ్మీరులో యిన్ని సంవత్సరాలనుండి పాకిస్తాన్ జరుపుచున్న చర్యలన్నిటనీ యీతీర్మానము పరోక్షముగా ఖండించుచున్నదని చెప్పవచ్చును. ఇతర దేశాలవ్యవహారాలలో జోక్యముకలిగించుకొని అంతర్జాతీయ శాంతికి భంగము కలిగించుకొనుచున్న కమ్యూనిస్టుచైనా, పాకిస్తాన్‌లను ప్రత్యేకముగా హెచ్చరించడానికే యీతీర్మానము ఆమోదింపబడినదను అనుమానము కలిగినప్పటికినివింతలేదు ఇంతటి ముఖ్యమయిన తీర్మానాన్ని పటిష్టముగా అమలు పరచడానికి తగిన చర్యలను తీసుకొన్నచో ఐక్యరాజ్యసమితి సేవ సఫలము కాగలదు.

ఆంధ్రప్రదేశ్ నుండి కేరళకు బియ్యం
సంఘరా ప్రారంభం

తిరువనంతపురం, డిసెం 28

ఆంధ్రప్రదేశ్ నుండి కేరళ టన్నుల బియ్యం కేరళకు పంపడం ప్రారంభమైంది. గత సోమవారంనుండి మొదలైన తరహాగా కేరళకు ఈనెలాఖరుకు చేరుతుంది.

డిసెంబరు, జనవరినెలల్లో 40 వేల టన్నుల బియ్యం కేరళకు పంపడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒప్పుకున్నది.

రాయలసీమలో తీవ్రవాద సూచనలు

తినటానికి తిండీ, చేయటానికి పని, పశువులకు మేత కరవయినట్లు కమ్యూనిస్టు కార్యదర్శి వివరణ

హైదరాబాదు డిసెం 28

పశ్చిమాంధ్రలో కరువు పరిస్థితులేర్పడిన ప్రాంతాలలో వ్యవసాయ కూలీలకు ఉపాధికల్పించే సమస్య దారితీసేదిగా తయారయినదని, మిత్రవాద కమ్యూనిస్టుపార్టీ ఆంధ్ర శాఖ కార్యదర్శి శ్రీ రాజశేఖర రెడ్డి రాయలసీమలో పర్యటించివచ్చిన తరువాత ప్రకటించారు.

శ్రీ రెడ్డివెంట, శాసనసభలో ప్రతిపక్షనాయకులు శ్రీ పి. వెంకటేశ్వర్లు కూడా కరువు పరిస్థితులు ఏర్పడిన రాయలసీమ ప్రాంతాలలో పర్యటించారు.

పనులు దొరకక వ్యవసాయ కూలీలు మైసూరు ప్రాంతాలకు తరలి పోతున్నారనీ, ఈ విధముగా ఉరవకొండ తాలూకానుండి వెయ్యిమంది, ఇంకా ఎక్కువమంది కల్యాణదుర్గం తాలూకానుండి తరలి పోయినట్లు శ్రీ రెడ్డి చెప్పారు.

తాము పర్యటించిన ప్రాంతాల్లో బావులకింద, కొన్ని తాలుకా ప్రాంతాలప్ప, మరెచ్చటా ఈ సంవత్సరం పరిపైరు వేయలేదనీ, ఈ ప్రాంతంలో అధికంగా పండేది, పేదవాడి ముఖ్య ఆహారము అయిన జొన్న ఊరికే పోయిందనీ కమ్యూనిస్టువాయకులు చెప్పారు.

ఆహారధాన్యాలకూ, పశుగ్రాసానికి ఒక నెల తర్వాత తీవ్రమయిన కొరత ఏర్పడగల సూచనలున్నాయని వీరు చెప్పారు. అందే గ్రామస్థులు పశువులను అమ్ముకొంటున్నారని చెబుతూ, ఎకరాల భూభాగమందు, పాడి ఆవును 60 రూపాయలకు అమ్మాడనీ, మరొకరు తన ఎడ్లను ఒక్కొక్కదానిని 20 రూపాయల చొప్పున అమ్మాడనీ ఉదాహరణలు చూపారు.

పరిస్థితులు అంత తీవ్రంగా ఉన్నా ప్రభుత్వం కదలి వీరికొరకు సహాయ కార్యక్రమాలు ఇంతవరకూ ప్రారంభించకపోవడం విచారకరమన్నారు.

ప్రజలకు పనులు కల్పించడం కొరకు ప్రభుత్వం తుంగభద్ర ఎగువ కాలువ నిర్మాణపు రెండవదశను ప్రారంభించటం, ఇతర సాగు పథకాలను చేపట్టటం అవసరమని, ఇవి ప్రజలకు తక్షణ సహాయాన్నిస్తాయనీ చెప్పారు.

ఆహారధాన్యాల సరఫరా బాగుపడుతుటకూ, త్రవ్వినబావి లోతు చేసుకొనుటకూ అప్పులివ్వటం, ఒక రాగి రేకాలను ఏర్పరచటం, అరువుగా పశుగ్రాసాన్నివ్వటంవంటి సహాయ కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టాలని శ్రీ రాజశేఖర రెడ్డి చెప్పారు

ఆహారధాన్యాలను మైసూరుకు చేరవేయటం ఈ ప్రాంతంలో మరొక సమస్య అని చెబుతూ వీరు ప్రభుత్వోద్యోగులు చేరవేతకు సహకరిస్తున్నట్లు ఆరోపించారు.

ఆకలి మరణాలు సంభవించినట్లు తమకు వివరాలేదుగాని, దీర్ఘకాలం వస్తులుండలేక ఆత్మహత్య చేసుకొన్న సంఘటన ఒకటి తమ దృష్టికి వచ్చిన దన్నారు.

సరిహద్దు ప్రాంతాలలో క్రొత్త రేడియో కేంద్రాలు
కేంద్ర సమాచారమంత్రిత్వశాఖ నిర్ణయం

కొత్తఢిల్లీ, డిసెం 28

సరిహద్దు ప్రాంతాలలో యెచ్చట రేడియో ట్రాన్సిమిటర్ కేంద్రాలను ఏర్పరచవలసి దీ కేంద్ర ప్రభుత్వ రేడియో సమాచారశాఖ నిర్ణయము చేసింది.

ఇందుకవసరమైన ట్రాన్సిమిటర్ల సేకరణకు ప్రత్యేక కమిటీని ఏర్పరచారు. సరిహద్దు ప్రాంతాలలో కొత్త ట్రాన్సిమిటర్ కేంద్రాలను ఏర్పరచటముతోపాటు ప్రస్తుతంఉన్న ట్రాన్సిమిటర్ల శక్తిని అధికం చేస్తారు అదనముగా స్టుడియోలను యేర్పాటు చేస్తారు

పైలట్నేర్, తోధ్‌పూర్, లే, హిమాచల్ ప్రదేశ్, లాహుల్, స్పితి, గార్వాల్, కోమాన్, ఉత్తరకాశి, మెహాలీ, రుద్రప్రయాగ, దెహ్రాడూన్, గోరఖపూర్, దర్భంగా, డార్జిలింగ్, తోర్హాట్, గోల్పారా, దిబ్రుఘర్, సిల్చార్ కేంద్రాలలో ఈపథకం ప్రకారం మీడియంవేవ్ ట్రాన్సిమిటరును ఏర్పరచుతారు.

వీటి ఏర్పాటేకాక ఉన్న రేడియో కేంద్రాల విస్తరణకు 89 లోక్షల రూపాయలు ఖర్చుచేస్తారు. పిల్లాంగ్, మెర్కారా, బారంగాబాద్, ఝూన్సీ, అగార్తలా, సత్నా-రీహాలలో కొత్త రేడియో కేంద్రాలను ఏర్పాటు చేస్తారు.

ఆటవీక తెగలవారుండాలనే ఉద్దేశ్యముతో ఒరిస్సాలోని రాయ్‌పూర్, బీహార్‌లోని రాంచీ, గుజరాత్‌లోని డాంగ్, మధ్యప్రదేశ్‌లోని జగ్దల్‌పూర్‌లో 20 లక్షల రూపాయల వ్యయముతో కొత్త కేంద్రాలను ఏర్పాటు చేస్తారు.

భోపాల్, కడప, ధార్వార్, నాగపూర్ మొదలగు పది రేడియో కేంద్రాల శక్తిని అధికం చేస్తారు. ఇప్పటి 10 కిలోవాట్ల మీడియంవేవ్ ట్రాన్సిమిటర్లు అమర్చుతారు

సిమ్లా - ఉధాంట్ చర్చలు
మరికొన్నిదినాలు సాగేసూచన

న్యూయార్కు, డిసెంబర్ 28

భారత - పాకిస్తాన్ దేశాలలోఐక్యరాజ్యసమితి పరిశీలక సంఘాల అధిపతి లెఫ్టినెంట్ జనరల్ రాబర్టు హెచ్. నిమ్మో ఐక్యరాజ్యసమితి, ఉప్పల కార్యదర్శి ఉధాంట్‌తో సంప్రదింపులు కొనసాగిస్తున్నాడు.

నిమ్మో ఈ సంప్రదింపుల నిమిత్తం న్యూయార్క్‌లో కొంతకాలం వుండగలడని తెలుస్తున్నది.

సాధారణముగా టెలిఫోన్ ద్వారా తెలియపరుచుటకానికి వీలులేని అంశాలను గురించి, వీరిరువురూ సమాలోచనలు జరుపుతున్నట్లు అధికారులు అంటున్నారు.

లకూ ప్రవేశించిన బహుమతుల బంగిలుంటవి.

క్రిస్మస్ విందు పూర్తయినతరువే ఉండడము లేదివ్వరు రిఫ్రిజిరేటర్ వంటివి వాడుకలోకి వచ్చిన ఫలితంగా క్రిస్మస్ విందు సన్నాహాలు చాలా తగ్గినది. పూర్వపు క్రిస్మస్ విందులంటలో కొన్ని మాత్రమే ఇప్పటికీ ఈవిందులో ఉంటున్నవి.

చాలా కుటుంబాలు క్రిస్మస్ విందు మిట్టమధ్యాహ్నం జరుపుకొని. పిల్లలు క్రిస్మస్ టపాసులు కాల్చుతారు. రకరంగుల టోపీలు ధరిస్తారు. మధ్యాహ్నం మూడు గంటలయ్యేప్పటికి కామన్ వెల్త్ దేశాలకు రాణి ఇచ్చే క్రిస్మస్ సందేశం వినేదుకు కుటుంబమంతా టెలివిజన్ సెట్ వద్ద లేదా రేడియో వద్ద చేరుతారు.

క్రిస్మస్ ఆచారాలూ, సంప్రదాయాలూ

క్రిస్మస్ ఇంకా కొన్ని వారాలున్నదనగానే పాశ్చాత్యపట్టణాలన్నింటిలో సంగీతంవినిపించుతుంది. కెథెడ్రల్స్‌లో క్రైస్తవ దేవాలయాలలో, పట్టణాలలో గ్రామాలలో, ఖాళీ స్థలం ఎక్కడ దొరికితే అక్కడ క్రిస్మస్ చెట్టు చుట్టూ ప్రజలు చేరి క్రిస్మస్ పాటలు గానము చేస్తారు. క్రిస్మస్ వేడుకలలో బహుమతుల నివ్వడము ప్రధానాంశం. మధ్య పాటలుపాడిన తర్వాత విరాళాల సేకరణకు బయలు దేరుతారు మామూలుగా.

క్రిస్మస్ సంప్రదాయంలో సంగీతం ఒక భాగమైనది. "హాండిల్ మెసయా" కొన్ని పాటలు చాలా పట్టణాలలో వినిపిస్తాయి.

అయితే బ్రిటనులో క్రిస్మస్ సంప్రదాయాలలో సంగీతం ఒకటికూడ మే. వీటన్నింటికంటే ముఖ్యమైన సంగతి- కుటుంబం అరుపుకునే గొప్ప వేడుక క్రిస్మస్- కుటుంబంలోని వారు వున్నప్పుడు ఆనందం అయ్యే పండుగ క్రిస్మస్. కుటుంబంలోని వారు విందు చేసుకునే పండుగ క్రిస్మస్. ఇందుకు చాలా సన్నాహాలవసరమవుతవి- క్రిస్మస్ ఇంకా కొన్ని వారాలున్నదనగానే, దుకాణాలకు వెళ్ళివచ్చే వారితో కిటకిటలాడతయ్ వీధులు. రకరకాల క్రిస్మస్ అలంకరణలతో భాజాభజంత్రీలను ఆకర్షించడములో దుకాణాలు పోటీపడుతవి. మెరిసే తోరణాలు, దీపాలు, దేవతల బొమ్మలూ, పూలు, పూలదండలు- వీటన్నింటినీ వీధుల్లో కడ్తారు ముఖ్యముగా లండన్‌లోని రీజెంట్ స్ట్రీట్, ఆక్స్‌ఫర్డ్ స్ట్రీట్‌లలో సాయంకాలము దీపాలంకరణ విన్నలూ, పెద్దలకూ కూడా సంభ్రమం కలిగించుతుంది.

సాంటాక్లాస్

సిందూరవర్ణం దుస్తులతో, తెల్లటి గడ్డంతో, బహుమతుల సంచీతో క్రిస్మస్ విందులలోనూ, దుకాణాలలో కొన్ని వారాలు ముందుగానూ సాంటాక్లాస్ ప్రత్యక్షమవుతాడు పిల్లలందరికీ "ఫాదర్ క్రిస్మస్" ఉండితీరవలసినదే.

క్రిస్మస్‌కు ముందురోజు సాయంకాలం పొగగొట్టము మీదుగా ఇంట్లోకి వచ్చి తమ పడకలకు చేలాడతీసి ఉంచే సంచులలో బహుమతులుంచుతాడన్న నమ్మకములేని పిల్లలకు కూడా "ఫాదర్ క్రిస్మస్" ఉండితీరవలసినదే.

క్రిస్మస్‌కు ముందురోజుతో బంధువులకూ, మిత్రులకూ శుభాకాంక్షలను పంపించడము పూర్తవుతుంది. క్రిస్మస్ దృశ్యాలలో క్రిస్మస్ కార్డులకు ఒక ప్రత్యేకత ఉన్నది. గదులలో ప్రత్యేకముగా బల్లలమీద ఈ కార్డులను అందముగా అమర్చుతారు. క్రిస్మస్ అలంకరణకు వినూత్న శోభచేకూర్చుతవి ఈ కార్డులు.

మొదటి క్రిస్మస్ కార్డు

మొదటి క్రిస్మస్ కార్డు 1846 లో బ్రిటన్‌లో ప్రత్యక్షమైనది సాధారణముగా దానిమీద "మెరీ క్రిస్మస్" అని ఉండేది. బ్రిటనులో క్రిస్మస్ దృశ్యాలను ఈకార్డుల మీద ముద్రించేవారు. ఆధునిక కళాకారులు చిత్రించే బొమ్మలను ముఖ్యంగా యువకులు ఈ కార్డుల మీద చిత్రించాలని అభిలషిస్తున్నారు.

క్రిస్మస్ శుభాభినందనలు పంపేవారి సంఖ్య చాలా పెరిగినది. క్రిస్మస్ రోజులలో జనరల్ పోస్టాఫీస్ వెయ్యి మిలియన్ జాబులను బట్వాడా చేయించవలసి వస్తున్నది. క్రిస్మస్ రోజుతపాలా బట్వాడాలేని కారణాన క్రిస్మస్‌కు ముందురోజు సాయంకాలమువరకూ కూడా యీ కార్డుల బట్వాడా జరుగుతుంది.

ఇక క్రిస్మస్ రోజున లండన్ వీధుల్లో పాలవారూ, క్రిస్మస్ బహుమతులను గీలను తీసుకు వెళుతున్న కొద్ది మంది వారా, అంతా ప్రశాంతత.

26 వ తేదీ ఉదయం

డిసెంబరు 26వ తేదీ ఉదయము కుటుంబమంతా ప్రార్థనలో పాల్గొంటుంది. గ్రామీణ ప్రాంతాలలో క్రిస్మస్ చెట్లూ అన్నప్రకులకూ, కరణాలయాలకూ పంపబడిన బహుమతుల బంగిలుంటవి.

క్రిస్మస్ విందు పూర్తయినతరువే ఉండడము లేదివ్వరు రిఫ్రిజిరేటర్ వంటివి వాడుకలోకి వచ్చిన ఫలితంగా క్రిస్మస్ విందు సన్నాహాలు చాలా తగ్గినది. పూర్వపు క్రిస్మస్ విందులంటలో కొన్ని మాత్రమే ఇప్పటికీ ఈవిందులో ఉంటున్నవి.

చాలా కుటుంబాలు క్రిస్మస్ విందు మిట్టమధ్యాహ్నం జరుపుకొని. పిల్లలు క్రిస్మస్ టపాసులు కాల్చుతారు. రకరంగుల టోపీలు ధరిస్తారు. మధ్యాహ్నం మూడు గంటలయ్యేప్పటికి కామన్ వెల్త్ దేశాలకు రాణి ఇచ్చే క్రిస్మస్ సందేశం వినేదుకు కుటుంబమంతా టెలివిజన్ సెట్ వద్ద లేదా రేడియో వద్ద చేరుతారు.

శ్రీ నంబూద్రిపాద్‌కు భారత ప్రధాని పరోక్ష సమాధానం

రంగూన్, డిసెం 28

ప్రస్తుతం తనకూ అయూబ్ ఖాన్‌కుమధ్య కాన్ఫెరెన్సులో ఏర్పాటైన చర్చలవంటివే 1962లో ఇండియా, చైనాల మధ్య ఏర్పాటు చేసేందుకు అరుకొలంలో రాజ్యాలు ప్రతిపాదించగా అప్పట్లో చైనా తిరస్కరించిందని భారత ప్రధాని శ్రీ లాల్‌బహద్దర్ శాస్త్రి విన్న విలేకరులగోష్ఠిలో వెల్లడించారు. అప్పటినుండి ఇప్పటి వరకూ కూడా చైనా ధోరణిలో మార్పురానేలేదనియన అన్నారు.

భారతదేశంలో చైనాశక్తకోటి నాయకుడు శ్రీ నంబూద్రిపాదు కాన్ఫెరెన్సు చర్చలను ఆహ్వానిస్తూ ఇటువంటి చర్చలే చైనాతో జరుపడానికి ఇండియా ముందుకు ఎందుకు రాదు అని సవాలుచేసి ఉన్నాడు.)

1300 స్విస్ గడియారాలు పట్టుబడి
అలహాబాద్ స్టేషన్‌లో ఒక ప్రయాణీకుని నిర్బంధం

అలహాబాద్, డిసెం 28

అలహాబాదు జంక్షన్ స్టేషన్‌లో గతరాత్రి ఒక ప్రయాణీకుని నుండి 1300స్విస్ గడియారాలు అలహాబాదు కస్టమ్స్ ఎక్సయిజ్ కస్టమ్స్ శాఖ అధికారులు పట్టుకున్నారు.

బొంబాయి-సికింద్రాబాదు మెయిలులో బొంబాయినుండి ప్రయాణంచేస్తున్న ఆ ప్రయాణీకుడు అజంగఢ్ పోవలసిఉంది. కాని ఆతనిని అలహాబాదులోనే నిర్బంధించారు.

భారతదేశానికి ఆహార ధాన్యాల సత్వర సరఫరా

అమెరికా అధ్యక్షులు ప్రత్యేక ఆసక్తి చూపుతున్నట్లు శ్రీ సుబ్రహ్మణ్యం వివరణ

వాషింగ్‌టన్, డిసెం 28

అమెరికా భారతదేశానికి ఇస్తానన్న ఆహార ధాన్యాలను సత్వరము అచ్చటకు చేరవేసే ఏర్పాట్లను చేస్తామని అమెరికా అధ్యక్షులు జాన్సన్ తమతో అన్నట్లు భారత ఆహారశాఖా మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

ప్రస్తుతం భారతదేశం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారమార్గమున్నదనీ, వాటిని పరిష్కరించే వీలవుతుందన్న విశ్వాసాన్ని అధ్యక్షులు వ్యక్తంచేసినట్లు కూడా మన ఆహార మంత్రి చెప్పారు.

కరువు సమస్యను విజయవంతంగా పరిష్కరించటం శత్రువులపై విజయం సాధించటంకంటె ముఖ్యమైనదని అందుచేతనే భారతదేశానికి అతి త్వరగా ఆహార ధాన్యాలను చేరవేయుటకు చేయదగినదంతా చేస్తామని అధ్యక్షులు చెప్పారని వీరన్నారు.

కరువు పరిస్థితులు కల్పించిన సమస్యలను పరిష్కరించుటేకాక, అమెరికా సహాయంతో వ్యవసాయాభివృద్ధికి ఉపకరించేదీర్ఘకాలిక ప్రణాళికలను కూడా విజయవంతంగా పరిష్కరించుకోగలమన్న విశ్వాసముతో తాము భారత రాజధానికి తిరిగి వెళ్లుతున్నామని భారత ఆహార మంత్రి చెప్పారు.

అమెరికా తాను ఇస్తానన్న 150 లక్షల టన్నుల ఆహార ధాన్యాన్ని రెండు మూడునెలలలోనే భారతదేశానికి చేరవేయుటకు చర్యలు గైకొనబోతున్నది.

కెనడా, ఆస్ట్రేలియా దేశాలకు ఆహార ధాన్యాలిమ్మని భారత దేశం కోరింది. బ్రిటన్, జపాన్, స్కాండినేవియా దేశాలను ఎరువులు పంపుమని, పరుకుల రవాణా ఓడలను ఇమ్మని మన ప్రభుత్వం కోరింది.

ఆహార పదార్థాలలో స్వయం సమృద్ధిని అతి త్వరితముగా సాధించాలని భారత ప్రభుత్వము నిశ్చయించింది. 1970వ సంవత్సరానికి సంవత్సరానికి పన్నెండున్నర కోట్ల టన్నుల ఆహార ధాన్యాలను పండించగలగాలని నిశ్చయించబడింది.

నైజీరియా ప్రతిపాదనకు సింహళం సముఖత

కొలంబో, డిసెం 28

రొడీషియా వ్యవహారాన్ని పరిశీలించేందుకు కామన్వెల్తు ప్రధానులు లాగోస్‌లో జనవరిలో సమావేశం కావాలన్న నైజీరియా ప్రతిపాదనకు సింహళ ప్రభుత్వం సుముఖత సూచించింది.

నగరం పేరు ఇనుమడించేట్లు విద్యార్థులకు శిక్షణ

ప్రముఖులు వచ్చినప్పుడు స్వాగతమిచ్చే మర్యాదలు నేర్పాలని విజయవాడలో ఉపరాష్ట్రపతి డా॥ జాకిర్ హుస్సేన్ సూచన

విజయవాడ, డిసెం 28

మున్సిపాలిటీ నిర్వహణలోఉన్న పాఠశాలలలో విద్యాస్థాయిని హెచ్చించి, విద్యార్థులలో సత్యపరత నిజాయితీ ప్రవర్తనపట్ల అభిమానం సృష్టించి నగరం పేరు కాస్త ఇనుమడించేట్లు విజయవాడ మునిసిపాలిటీ కృషిచేయాలని ఉప రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ నేడు సూచించారు.

నగరానికి విచ్చేసిన ఉపరాష్ట్రపతి డా॥ జాకిర్ హుస్సేన్‌కు ఈ ఉదయం విజయవాడ మున్సిపాల్టీ పౌర సన్మానము జరిపింది.

విజయవాడ చారిత్రక సాంస్కృతిక చరిత్రను గురించి సన్మాన పత్రములో పేర్కొన్న ప్రశస్తి ప్రస్తావించి డా॥ జాకిర్ హుస్సేన్ విజయవాడ పౌరులు నగర భవిష్యత్ ప్రగతిగురించి ముఖ్యముగా దేశ ప్రగతిని గురించి ఒక దృక్పథాన్ని పెంపొందించుకోవలసిందిగా కోరారు.

విజయవాడలో పరిశుభ్రమైన చక్కని రోడ్లు అవసరమని డా॥ జాకిర్ హుస్సేన్ అన్నారు. మురికివీటిలో నిర్మూలన, పారిశుధ్యాల కల్పన అత్యంతావశ్యకమని ఆయన పేర్కొన్నారు. అన్నిసమస్యలకు మూలభూతమైనది విద్యార్థులకు చక్కని శిక్షణ కల్పించడమని ఉపరాష్ట్రపతి సూచించారు.

తానొక పర్యాయము బరోడాదేశ పర్యటనకు వెళ్ళినప్పుడు ఒకచోట తాను కారులో రోడ్డు వెంట ప్రయాణము చేస్తుండగా విద్యార్థులు స్వాగతమిచ్చిన సంఘటనను ఆయన జ్ఞప్తికి తెచ్చారు. ఆ నగరంలో విద్యార్థులకు విదేశీ ప్రముఖులు వచ్చినప్పుడుస్వాగతమిచ్చే విధానములో శిక్షణ ఇచ్చినట్లు తనకు తెలిసిందన్నారు. అటువంటి ప్రయత్నం మీరెందుకు ప్రారంభించకూడదు? అని ఉపరాష్ట్రపతి విజయవాడ మున్సిపాల్టీని సవాలుచేశారు. కనీసము మున్సిపల్ పాఠశాలలలో నైనా అటువంటి మంచి శిక్షణ ఇవ్వాలాని ఆయన సూచించారు.

విద్యార్థుల ప్రయోజనాల నిమిత్తం పాఠశాలల్లో సహకార స్టోర్సులు, సహకార బ్యాంకులు ఏర్పాటుచేయించాలని కూడా ఉపరాష్ట్రపతి సూచించారు.

మున్సిపల్ అధ్యక్షుడు ఎస్ ఎం. పి. ఖుద్దూస్ ఉపరాష్ట్రపతికి పుష్పమాల సమర్పించి సన్మాన పత్రం అందజేశారు. జాతీయ రక్షణ నిధికి దేశీయపాలకు వర్తకుల సంఘంవారు టోకు చిల్లర కూరగాయల వర్తకుల సంఘం వారు కలిసి రు. 2117 లు విరాళ మిచ్చినట్లు కూడా ఖుద్దూస్ ప్రకటించారు

ఉప రాష్ట్రపతి ఢిల్లీ నుండి విమానములో ఈ ఉదయము నగరానికి వచ్చారు రైలు స్టేషన్‌లో ఉపరాష్ట్రపతికి కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి డా॥ కె.ఎల్. రావు స్వాగతమిచ్చారు. తరువాత ప్రముఖ అధికారులు, నగర ముఖ్యులు, శాసన సభ్యులు, ఎం.పి.లు పరిచయం చేయబడ్డారు.

అక్కడి నుండి ఉపరాష్ట్రపతి డా॥ జాకిర్ హుస్సేన్ 7 లక్షల వ్యయంతో నిర్మాణమవుతున్న ఇంద్రకీలాద్రి సొరంగ మార్గం పని సాగుతున్న ప్రదేశానికి వెళ్ళారు. అది పూర్తి అయితే విజయవాడ - హైదరాబాద్, విజయవాడ-చెన్నారా జాతీయ రహదారులకు సౌకర్యప్రదంగా దూరం తగ్గగలదు.

పౌర సన్మానోత్సవానంతరం ఉపరాష్ట్రపతి ప్రభుత్వ అతిథి గృహానికి వెళ్ళారు. అక్కడ స్థానిక ప్రముఖుల సంపాదకులను కలిసి ముచ్చటించారు.

విజయవాడ స్టేషన్ సమీపానగల గాంధీ విగ్రహముమీద డా॥ జాకిర్ హుస్సేన్ ఒక మొక్కను నాటుతారు. గాంధీ స్మారక సమితి వారు ఆ విగ్రహము మీద గాంధీజీ స్మారక మందిరం నిర్మించదలిచారు.

బ్రిటిష్ మంత్రి వర్గంలో స్వల్ప మార్పులు
తొలిసారిగా రవాణాశాఖా మంత్రిగా మహిళ నియామకం

లండన్, డిసెంబర్ 28

బ్రిటిష్ ప్రధాని విల్సన్ తమమంత్రి వర్గంలో చిన్నమార్పు చేశారు ఇంతవరకూ కాలనీల మంత్రిగా ఉన్న అంథోనీ గ్రీన్‌వుడ్‌ను ఆ పదవినుండి తొలగించారు.

లార్డు సభలో సభానాయకులుగా వున్న లార్డులాంగు స్థానమును ఈ పదవికి నియమించారు.

ఇంతవరకూ రవాణా శాఖామంత్రిగా ఉన్న బార్బరీ కాసిల్‌ను ఆపదవినుండి తొలగించి శ్రీమతి బార్బారా కాసిల్‌ను ఆపదవికి నియోగించారు. వీరు ఇంతవరకూ కాలనీల అభివృద్ధిశాఖ మంత్రిగా ఉన్నారు.

మహిళ రవాణాశాఖా మంత్రిగా నియమించబడటం ఇదే ప్రథమం

ఇంతవరకూ వైమానిక శాఖా మంత్రిగా ఉన్నా రాయ్ జంకిన్సు హోం మంత్రిగా నియమితులయినారు ఇంతవరకూ ఈశాఖను నిర్వహిస్తున్న ఫ్రాంక్ సోస్కీస్ ఆరోగ్య శాఖ కారణాలవల్ల వైదొలగారు, రాజకీయాలనుండి విరమించాలని వీరు నిశ్చయించారు.

వీట్నాం సమర రంగములో క్రిస్మస్ విరామం
సైగాన్, డిసెం 28

క్రిస్మస్ పండుగ సందర్భంగాను, క్రిస్మస్‌దినంనాడు వర్తించేట్లు 30 గంటల యుద్ధవిరమణను పాటించాలని అమెరికన్, దక్షి

పెండ్లికన్న ముందు - పెండ్లి తరువాత



45 సం॥ రముల అనుభవముగల భారతదేశములోనే గాక ఇతర దేశాలలో పేరుగాంచిన డాక్టర్ చౌహాన్ (గవర్నమెంట్ రిజిస్టర్డు) మగవాండ్లు గాని ఆడవాండ్లు గాని గుప్తరోగములవారు మొదటిదినమే వచ్చి డాక్టరు గారిని సంప్రదించి మొదటిదినమే వచ్చి సరికొత్త యౌవనము పొందండి. డాక్టరుగారు అతిలోకులకు భాగుచేసినవారు.

ఒకవేళ చిన్నతనములో చెడువనలవల్లనైన, మరియు పెద్ద వయస్సులో బలహీనతవల్లనైన, మరియు వీర్యములవల్లనైన బలహీనము తగ్గినయెడల మీరు భయపడకూడదు. డాక్టరువద్దకు వచ్చి మీ జీవితము ఎప్పటికి సుఖముగా నుంచుకోగలరు.

ముఖ్యవిషయము :- ప్రతిఒక్క బలహీనత, జ్ఞాపకశక్తి లేదా! మీరు తిన్న అన్నము శరీరానికి పట్టక బలహీనత ఉన్నయెడల, మూత్రము యొక్క ఏరోగమైన, పైల్స్, దమ్ము ఏవిధమైన మీకు సుఖోదరములేకుండ భాగుగా చేయబడును. వరముల బలహీనత బిలిమివన్‌లతో చేయబడును ఒకే రోజు భాగుగా చేయబడును.

సంప్రదింపు సమయము :- ఉ॥ గం. 8-00 నుండి 1-00 వరకు
సా॥ 4-00 గం. నుండి 9-00 వరకు

మేనేజర్: కుల్దీప్ మెడికల్ హాల్
(1947 స్థాపితము)
అజీజియా హోటల్ చెరువు పందులో, వాంపల్లి చమన్ హైదరాబాద్

— మా సినీమా ప్రతినిధి —



శ్రీసారథీ స్టుడియోస్ విస్తరణ పథకం క్రింద నాల్గో ఫ్లోరుకు శ్రీవ తేదీసాయంకుస్థాపన జరిగినప్పటిచిత్రం. (ఎడమనుండి కుడికి) నవయుగా ఫిల్మ్స్ అధినేత శ్రీ కాటగడ్డ శ్రీనివాసరావు, ప్రసాద్ ఆర్టు ప్రొడక్షన్స్ నిర్మాత శ్రీ పి. సుబ్బారావు, అన్నపూర్ణా సంస్థ నిర్మాత శ్రీ దుక్కిపాటి మధుసూదనరావు.

శ్రీసారథీ స్టుడియోస్ లో నాల్గో ఫ్లోరుకు శంకుస్థాపనోత్సవం

అన్నపూర్ణా సంస్థ నిర్మాత శ్రీ దుక్కిపాటి మధుసూదనరావు శ్రీ సారథీ స్టుడియోస్‌లో కొత్త ఫ్లోరు నిర్మాణానికి ఈనెల 20వ తేదీసాయంత్రము 5-15లకు శంకుస్థాపనోత్సవం జరిపారు. రాష్ట్రప్రభుత్వం అందజేస్తున్న 2వ్రరలతల ఋణంతోను మరి కొంత పెట్టుబడితోను శ్రీసారథీ విస్తరణ పథకంలో ఈ కొత్త ఫ్లోరు ఒక భాగం ప్రస్తుతం ఉన్న ఒకటి-రెండు ఫ్లోర్ల ఉన్నుడి యూనిట్‌కు మూడో ఫ్లోరుకు మధ్యగా ఈకొత్త ఫ్లోరునిర్మాణమౌతుంది, మూడోఫ్లోరుకు పొడిగింపుగా మరో ఫ్లోరునిర్మాణం కూడా కొనసాగుతుంది, మరో యూనిట్ సౌండు కెమెరా పరికరాలు తెప్పించబడుతున్నాయి. స్టుడియోస్‌లో రంగుల చిత్రాల నిర్మాణానికి ప్రాసెసింగ్‌కు వీలుగా ఈ విస్తరణ ఉద్దేశింపబడుతున్నట్లు తెలుస్తున్నది.

శంకుస్థాపన జరుపబడిన ఫ్లోరు నిర్మాణము మూడునెల్ల లోపూర్తి చేయబడి జనవరి ఉగాది నాటికి సిద్ధం కాగలదని తెలుస్తున్నది.

నిరాడంబరంగా పర్యాటయిన ఈ శంకుస్థాపనోత్సవానికి నవయుగా ఫిల్మ్స్‌కు చెందిన శ్రీ కాటగడ్డ శ్రీనివాసరావు, పి. ఎ. పి. నిర్మాత శ్రీ ఎ. వి. సుబ్బారావు, నటుడు శ్రీ ఎ. నాగేశ్వరరావు, నటి శ్రీమతిసావిత్రి, శ్రీ సి. వి. ఎ. ఆర్. ప్రసాదు, ఆత్మ ఆర్టు నిర్మాత శ్రీ ప్రత్యగాత్మ, ఆలోక్ మూవీస్ నిర్మాత శ్రీ టి. వి. యస్. శాస్త్రి, హోల్టాస్ సంస్థ మేనేజర్ శ్రీ పి. బి. గుప్త, స్పెక్ట్రా స్ట్రక్చరల్స్ సంస్థకు చెందిన శ్రీ ఎం. వి. సుబ్బారావు, దర్శకులు శ్రీకాశీనేని రామారావు, ఎ. సంజీవరావు, రచయిత శ్రీ ముళ్ళపూడి వెంకటరమణ ఇంకా పలువురు విచ్చేశారు. అనంతరం అల్పాహార విందు జరిగింది.

సబ్సిడీలకై 5 చిత్రాలు

రాష్ట్రప్రభుత్వం ఇవ్వదలచిన సబ్సిడీల నిమిత్తం 5 చిత్రాలు ప్రభుత్వ నియమ నిబంధనలన్నీ పూర్తిచేసి దరఖాస్తులు పెట్టాయి. అదరఖాస్తుల పరిశీలన కూడా పూర్తి అయింది, సంక్రాంతిలోగా ఈ ఐదు చిత్రాలకు రు 50 వేలచొప్పున సబ్సిడీలు ఇవ్వబడగలవని తెలుస్తున్నది. సబ్సిడీకి పరిశీలించబడిన చిత్రాలు: పద్మశ్రీవారి ముదితకృష్ణ బాబుమూవీస్ వారి మూగమనసులు, అన్నపూర్ణావారి డా॥ చక్రవర్తి ఆలోక్ మూవీస్‌వారి సుమంగళి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1966లో ఉత్తమ చిత్రాల ఎంపికను కూడా పూర్తిచేసి ఈసారి బహుమతి ప్రదానోత్సవం ఉగాదినాటికే జరిపించనున్నట్లు తెలుస్తున్నది.

"నవరాత్రి" ముహూర్తోత్సవం

ప్రసాదు ఆర్టు పిక్చర్స్ సమర్పించే విజయలక్ష్మీముండేశ్వరీవారి "నవరాత్రి" చిత్రం ముహూర్తోత్సవం శ్రీసారథీ స్టుడియో "సి" ఫ్లోరులో 20వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు జరిగింది. ఇన్నాళ్లూ పి. పి. పి. సంస్థలో శ్రీ ప్రత్యగాత్మవద్ద పనిచేసిన శ్రీ కాశీనేని రామారావు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో హీరో హీరోయినులుగా నటిస్తున్న నాగేశ్వరరావు, సావిత్రి వివాహమండపం దృశ్యాలు తొలిషాట్లలో చిత్రీకరించారు. తమిళంలో ఈ "నవరాత్రి" చిత్రరచయితదర్శకనిర్మాతఅగు శ్రీ ఎ.పి. నాగరాజన్ కెమెరా స్విచాన్ చేశారు. శ్రీమతి సావిత్రిభర్త శ్రీ జెమినీ గణేశన్ క్లాప్ కొట్టారు. చిత్రానికి ముళ్ళపూడి వెంకటరమణ సంభాషణలు వ్రాశారు. సంగీతం శ్రీ కాశీనేని చలపతిరావు. కెమెరా శ్రీ డి. వెంకటాచల్ ఆర్టు శ్రీ జి. వి. సుబ్బారావు. ఈ చిత్రాన్ని మార్చిలోపున పూర్తిచేసి ఉగాది ప్రాంతాల నవయుగ ద్వారా విడుదలకు సిద్ధం చేయాలని నిర్మాత శ్రీ ఎ. వి. సుబ్బారావు తలపెడుతున్నారు.

— × —

రవీంద్రాఆర్టు పిక్చర్స్ నిర్మాత శ్రీ తమ్మారెడ్డి కృష్ణమూర్తి నాగేశ్వరరావు-కృష్ణజగ్గయ్య జంటతో నిర్మించిన సాంఘిక అపరాధ పరిశోధక చిత్రం "జమీందార్" వాడీఫిల్మ్స్ ద్వారా జనవరి 7వ విడుదల జరుపుకొన్నది.

.... × ....

ప్రసాద్ ఆర్టు పిక్చర్స్‌వారు మళయాళంలో తీస్తున్న చిత్రం సదరన్ స్టుడియోస్ స్టుడియోస్‌లో ఈనెలాఖరు వరకు షెడ్యూలు పడుతున్నది.

....

చిత్రం పిక్చర్స్ నిర్మాత శ్రీ బి. ఎస్. రంగా "వసంతసేన" హిందీలో నవంబరాఖరులోనే ప్రారంభించి ఇప్పటికి రెండురీళ్ళు పూర్తిచేశారు. తెలుగులో ఈ చిత్రనిర్మాణం జనవరి 10వ మద్రాసులో ప్రారంభించనున్నారు. నాగేశ్వరరావు, పద్మిని, ఎస్. వి. రంగారావు ప్రధానులు నటించే ఈ చిత్రంలో నాగేశ్వరరావుతో ఉన్న సన్నివేశాల చిత్రీకరణ ఫిబ్రవరినుండి హైదరాబాదులో సాగుతుంది. సంగీతం శ్రీ ఎస్. రాజేశ్వరరావు. రచన సద్భావబ్రహ్మం.

డిండి ప్రాజెక్టు హైస్కూల్‌లో శ్రీ అక్కినేనికి సన్మానం

ప్రముఖ నటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావుకు ఈనెల 10వ తేదీన డిండీప్రాజెక్టు హైస్కూల్‌లో ఘన సన్మానంచేయబడింది. అన్నపూర్ణావారి 'ఆత్మగౌరవం' బొటిడోర్స్ చిత్రీకరణకై వెళ్ళినప్పుడు ఈ సన్మానం ఏర్పాటైంది. శ్రీయుతులు డి. విశ్వనాథం (ప్ర. ఉ), కె. లింగయ్య (న. ఉ), కె. సుధాకర్‌రావు (ఫారం సూపరింటెండెంట్) శ్రీ అక్కినేని నటనా కౌశలాన్ని భావనా పటిమను కళాసేవను కొనియాడారు. శ్రీ అక్కినేని తమ వృత్తికర్తవ్యాన్ని తెలుపుతూ విద్యార్థులెడ తనకెంతో అభిమానం ఉందన్నారు. శ్రీ అక్కినేనికి వేయబడిన పుష్పమాలను వేలంవేయగా రు 116కు శ్రీ సి. సత్యనారాయణ కంట్రాక్టరు కొన్నారు. పాఠశాల వార్షిక సంచిక ముద్రణకై రు 100 విరాళముగా శ్రీ అక్కినేని ఇచ్చారు. సభలో వెయ్యిమందికి పైగా పాల్గొన్నారు.

దైవమిచ్చిన బిడ్డ

కొరడావీరుడు, రాజాధిరాజు కథ, దొంగలుదొరలు, మొదలగుచిత్రాలకు సంగీతదర్శకులుగా పనిచేసి చాలా సంవత్సరములనుండి పరిశ్రమతో పరిచయమున్న యువకుడు శ్రీ జె. పురుషోత్తం, ఆయనసోదరుడు శ్రీ వి. మోహన్‌రావులు మోహన్ పిక్చర్స్‌అనే కొత్త చిత్రనిర్మాణ సంస్థను స్థాపించారు. "దైవమిచ్చినబిడ్డ" అను పాంఘిక చిత్రాన్ని పూర్తిచేస్తున్నారు ఫిబ్రవరిలో విడుదలకు చిత్రం సిద్ధం కాగలదని తెలుస్తున్నది. ఈచిత్రంలోజమున, యం. ఆర్. రాధా నాగేష్ కళ్యాణకుమార్ నటిస్తున్నారు రచన రాజశ్రీ. సంగీతం జె. పురుషోత్తం.

అంబికా ఫిల్మ్స్

జగ్గయ్య, కాంతారావు, కృష్ణకుమారి, సూర్యకాంతం, నూతన నటుడు శ్రీధర్ మొదలగువారు నటించగల అంబికా ఫిల్మ్స్ రెండో చిత్రం ఈ నెలాఖరుకు సెట్స్‌కు వెళ్తుంది.

ఈ చిత్రానికి రచన రాజశ్రీ, సంగీతము శివప్రసాద్, ఛాయ హరిదాస్, కళ వాలి- వెంకటేశ్వరరావు, నృత్యం రాజు- జయరామ్.

విక్రమ్ స్టుడియోలో తీయనున్న ఈ చిత్రం ప్రొడ్యూసర్ శ్రీ యల్. సుబ్రమణ్యం, దర్శకుడు నిర్మాత కౌండిన్య ఈమధ్య విక్రమ్‌స్టుడియోలో శ్రీమతి పి. సుశీల, పి. బి. శ్రీనివాస్ పాడిన యుగళ గీతం యల్. ఆర్. ఈశ్వరి పాడిన ఒక నృత్యగీతం రికార్డింగు చేశారు శ్రీ యస్. రాజేశ్వరరావు రికార్డింగ్‌కు స్విచ్‌ఆన్ చేశారు.

ఎ స్టడీ ఇన్ టెర్రర్

1880 తరువాతి సంవత్సరాలలో లండన్, ఈస్టెండ్‌లో వైట్ చాపెల్ ప్రాంతములో వరుసగా జరిగినహత్యలు లండన్ నగరాన్ని కదలించి వేసినవి. హంతకుడెవరో తెలియదు కాని, వీధులలో తిరిగే వనితలను కత్తితో అతను చంపిన కారణముగా జాక్ ది రిప్పర్ ఇని ఆహంతకునికి పేరుపెట్టారు. హంతకుడు పోలీసులకు దొరకలేదు, అయితే కొంతకాలం తర్వాత హత్యలు ఆగిపోయినవి. ఈ హత్యల సందర్భంలో ఎవరినీ అరెస్టు చేయవలదుకు అప్పటి ప్రభుత్వం ముఖ్యముగా దేశీయ వ్యవహారాల మంత్రి ఘాటయిన విమర్శలకు గురికావడము జరిగినది. అంతేకాదు డిటెక్టివ్ నవలా శక్రవర్తి పెల్లాకు హోమ్స్‌పేరు దేశమంతటా మారు మోగుతున్న రోజులవి ఈ రిప్పర్ అపరాధాలకు నేందుకు హోమ్స్ సహాయ మర్థించిన ఇతి వృత్తముతో "ఎ స్టడీ ఇన్ టెర్రర్" ఫిల్మ్ ను తయారుచేసినారు. హంతకుడెవరో హోమ్స్‌కు మాత్రమే తెలుసు సంశయం కలిగించే ఆఖరి సంఘర్షణ జరుగుతూండగా అగ్నిపర్వతమాదం సంభవించి, బూడిదగా కాలిపోతాడు హంతకుడు.

ఈ ఫిల్మ్ ఇతివృత్తములో కొంత వాస్తవం- కొంతకల్పన అయినప్పటికి ప్రేక్షకులకు సంశయం కలిగించుతుంది. స్క్రీన్‌ప్లే- డొనాల్డు, డెరెక్ దర్శకుడు- జేమ్స్‌హిల్, ఫ్రాంక్ ఫెయిలి, ఆంథోని క్వెయిల్, జూడి డాంచ్, జాన్ ఫ్రెజర్ నటించారు ఈ ఫిల్మ్‌లో.

చాప్లిన్ కొత్త ఫిల్మ్

1966 ఫిల్మ్ నిర్మాణ చరిత్రలో విశేషం- బ్రిటన్‌లో చార్లీ చాప్లిన్ తన ఫిల్మ్‌ను తయారుచేయడం 1958లో "ఎ కింగ్ ఇన్ న్యూయార్కు" తరువాత చాప్లిన్ నిర్మించే మొదటి ఫిల్మ్ ఇదేఅవుతుంది. ఈ ఫిల్మ్‌పేరు "ఎ కౌంటెస్ ఫ్రమ్ హాంకాంగ్" ఇది రొమాంటిక్ కామెడీ అని చాప్లిన్ అభివర్ణించాడు ఈ ఫిల్మ్‌లో సోఫియా లారెన్, మార్లన్ బ్రాండో నాయకీ నాయకులుగా నటిస్తారు.

కె. ఎ. ప్రిస్టులీ నవల "లాస్టు ఎంపైర్స్" ఇతివృత్తముగా ప్రముఖ బ్రిటిష్ ఫిల్మ్‌నిర్మాత విక్టర్ సావిల్ ఫిల్మ్ తయారు చేస్తారు. ఇందులో రిచర్డు హారిస్ కాలిగా టామ్ కర్ట్ని నటిస్తారు.

"కాస్మిక్ వంతెన"

సోవియట్ సినీ ప్రేక్షకులు, "మోల్నియా-1" అనే సోవియట్ కమ్యూనికేషన్ స్పుత్నిక్ ఎలా ఎగురవేయబడింది చూడగల్గుతారు. "కాస్మిక్ వంతెన" అనే పేరుతో సోవియట్ కెమేరామెన్, ఒక విజ్ఞానశాస్త్ర చిత్రాన్ని తయారు చేశారు. ఆ స్పుత్నిక్ ఎలా రూపొందించబడింది, ఈ సంవత్సరంలో అది ఎలా ఎగురవేయబడింది ఆచిత్రం చూపుతుంది, ఈ "మోల్నియా-1" అనే స్పుత్నిక్ సహాయంతో మాస్కోవాసులు, ఇతర నగరవాసులు, తమకు 10వేల కిలోమీటర్ల దూరాన వున్న వాడివోస్టోక్ లాంటి చోట్లనేగాక. యూరప్ లాంటి ఇతర దేశాలలో కూడ ఏమి జరుగుతోందో వార్తలను ఎప్పటికప్పుడు తెలుసుకోగల్గుతారు.

"మోల్నియా-1" ద్వారా మాస్కో నుంచి, ప్యారిస్ నగరానికి ప్రసారం చేయబడిన రంగుల టెలివిజన్ చిత్రాన్ని కూడా ప్రేక్షకులు ఈ చిత్రంలో చూడగల్గుతారు.

థియేటర్లు క్రిక్కిరిసి పోవుచున్నవి

దీపక్ హైదరాబాద్ — సెలెక్టు బొల్లారం

ప్రతిరోజు 3 ఆటలు: 2-45, 6-00, 9-30

జెమినీ వారి మహత్తర తెలుగు చిత్రం
ఆడబ్రతుకు

కా॥ ఎస్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, కాంతారావు, దేవిక, పద్మనాభం, గీతాంజలి.

నేడే ప్రారంభం
రీగల్ - హైదరాబాద్
శ్రీ వెంకటేశ్వర ఫిల్మ్స్:
శ్రీసింహాచల క్షేత్ర మహిమ (తెలుగు)
(నరహరినరసింహస్వామి మాహాత్మ్యం)

రాజేశ్వర్ - సికింద్రాబాద్ — రీగల్ - హైదరాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30
—ఎస్. ఎస్. ఎ. పి. రిలీజ్

ప్రేక్షకులకోర్కెపై
నేడు సా॥ 2-30కు పునః ప్రారంభం
రాజశ్రీ ప్రొడక్షన్స్:
జయం మనదే
(కొత్తప్రింటు) (తెలుగు)
కా॥ ఎస్. టి. రామారావు, అంజలి, రేలంగి, ఆర్. నాగేశ్వరరావు, జానకి.
దర్శకత్వం: టి. వి. ప్రకాశరావు — సంగీతం: ఘంటసాల
అలంకార్ - సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30

వయవానందకరమైన సన్నివేశాలతో చలన చిత్రరంగంలో వినోదవంతంగా పొగడబడుచున్న అత్యద్భుత సాహసోపేతగాథా చిత్రం.
ఆనంద్ గౌరి ఫిల్మ్స్ సమర్పించు పద్మిని పిక్చర్స్:
కథానాయకుడుకథ
(ఈస్టమన్‌కలర్) (తెలుగు)

కా॥ యం. జి. రామచంద్రన్, నంబియార్, అంధాల నాట్యతార జయలలిత, యల్. విజయలక్ష్మి.
దర్శకత్వం: బి. ఆర్. పంతులు — సంగీతం: కోదండపాణి
అశోక్ హైదరాబాద్: నేడు, రేపు 4 ఆటలు: 11-00, 2-30, 6-00, 9-30
అంజలి సికింద్రాబాద్: నేడు, రేపు 4 ఆటలు: 10-30, 2-30, 6-00, 9-30
మరియు శ్రీనివాస్-(వరంగల్)
—పూర్ణా రిలీజ్

ఉత్తమ వైజయంతిమాల క్యాలెండరు

ప్రతి ఒక్క

టినోపాల్ గిఫ్ట్ ప్యాకెట్‌తో

సినీతార వైజయంతిమాల సుందరవర్ణ ఛాయాచిత్రం .... మీ 1966 టినోపాల్ క్యాలెండరుకోసం ప్రత్యేకంగా పొందించబడింది. టినోపాల్ గిఫ్ట్ ప్యాకెట్టును యీ రోజే కొని మీ గృహాలంకరణకు వైజయంతిమాల క్యాలెండరు ఉచితంగా పొందండి. కొంచెము టినోపాల్ వేస్తేనే చాలును. దాచ్చినిండా వున్న బట్ట లన్నింటిని అధికంగా తెలుపు చేస్తుంది. ఒక బట్టకయ్యే ఖర్చు పైసాకంటే తక్కువ!

సమీపంలోని మీ టినోపాల్ డీలరును వైజయంతిమాల క్యాలెండరు అడిగి ఉచితంగా పొందండి — నరకు వున్నంతవరకే!

టినోపాల్ అన్నింటికన్న అధికంగా తెల్లగా చేయును

సుప్రసిద్ధ గైయిగి లిమిటెడ్, పి. బి. బాక్స్ 965, బొంబాయి-1 డిపో
® టినోపాల్ కె. ఆర్. గైయిగి ఎస్. ఎ., బాల్, స్విట్జర్లాండ్ యొక్క రిజిస్టర్ చేయబడిన ట్రేడ్-మార్కు.

Shilpi SG 133A Tel

16వ వారం

ప్రసాద్ ప్రొడక్షన్స్:

ఇల్లాలు

(కలర్ ఫ్లాగ్ అండ్ స్కోప్)

పర్యవేక్షణ:

ఎల్. వి. ప్రసాదు

సంగీతం: కె. వి. మహదేవన్

తా॥ మూతన నటుడు కె. వి. నాగేశ్వరరావు, గీతాంజలి, వాసంతి, చలం, ప్రభాకరరెడ్డి, చదలవాడ.

రీగల్ - ఖైరతాబాద్

ఆటలు: 8-00 6-00, 9-30

మరియు

శ్రీరామ-కొత్త గూడెం

-పూర్ణా పిక్చర్స్ రిలీజ్

30 వ సంయుక్త వారం

నేడే చూడండి

జె.ఆర్.ఫిలిమ్స్

వక్రం

ఈనెయస్‌తలు

సాధనా, సునీల్‌దత్

రాజకుమార్

బసంత్ హైదరాబాద్ అజంతా సికింద్రాబాద్

ఆటలు: 2-00, 6-00, 9-45.

సాదియా లిబర్టీ విజయ

బారంగాబాద్ నాందేడ్ హన్మకొండ

-మువీస్ (ప్రైవేట్ లిమిటెడ్) రిలీజ్

4వ సంయుక్త వారం

విజయం పొందుటకై పురోగమిస్తున్న మన సైనికులు, వారి సాహస కృత్యాల చిత్రీకరించిన వీరోచిత గాథ.

చేతన్ ఆనంద్స్:

* హఖీఖత్ *

రాష్ట్రపతి పతకాన్ని పొందిన ప్రముఖ హిందీ చిత్రం

చేతన్ ఆనంద్ కృత

కైఫీ ఆజమీ సంగీత మదన్ మోహన్

నవకేతన

తా॥ బాలరాజ్‌సహాని, ధర్మేంద్ర, జయంత్, విజయా ఆనంద్, చాంద్ ఉస్మాని, మాతనటి ప్రియ.

దర్శకత్వం: చేతన్ ఆనంద్

సంగీతం: మదన్ మోహన్

రాయల్ - హైదరాబాద్

రోజు 4 ఆటలు: 11-30, 2-45, 6-00, 9-30

నటరాజ్ - సికింద్రాబాద్

రోజు 3 ఆటలు: 2-45, 6-00, 9-30

మరియు

గుల్జార్ బారంగాబాద్	న్యూమదన్ గుల్బర్గా	రఘువీర్ పర్భణి
హబీబ్ నాందేడ్	పిక్చర్ ప్యాలెస్ నిజామాబాద్	చంద్రకాంత్ రాయ్‌చూర్

తదుపరి మార్పు: ముకరం-జాల్నా



హైదరాబాద్ ఎ

శనివారం డిసెంబర్ 25

406.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6-30 వందేమాతరం, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని: 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ 7-30 పి. సావిత్రి దేవి 7-45 సుగంధ సంగీత్ 8-00 అం-వా, 8-15 సంకీర్తనం, 8-30 విజయవాడవరె.

మ॥ 12-30 కార్మికులకార్యక్రమం, క్రైస్తవసంగీతం రూపకం 1-00 తరుణ భారతి 1-30 అం-వా, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 సుగంధ సంగీత్ 2-10 ఉ-వా, 2-20 చహల్ పహల్ 2-00 కన్నడ లోకలకు 3-15 మరాటీ లోకలకు 3-30 బాలానందం శాంతి ప్రభు జీసస్,

సా॥ 5-30 స్థానిక వార్తలు, 5-35 విజయవాడవరె 6-00 అం-వా, 6-05 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ), 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 వస్తుశాంతం, 6-30 వ్యావసాయిక విషయాలు 7-00 తె-వా, 7-15 దీక్ష, దరలు 7-30 హైదరాబాద్ వరె, 8-30 రేడియోమ్యూస్‌రిల్ 8-45 శంకరాభరణ్ 8-55 టాపిక్ ఫర్ టుడే, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము ఎ. కానన్ 11-00 అం-వా, 11-05 ప్రసార సమాప్తి.

హైదరాబాదు బి

42.02 మీ (7140 కిలోసై)

12-30 హైదరాబాదు ఎవరె 2-00 గానసుధ,

2-10 కన్నడ గేయాలు 2-30 టి.వి. విశ్వనాథన్ 3-30 హైదరాబాద్ ఎవరె

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 5-30 హైదరాబాద్ ఎవరె, 7-00 తె-వా, 7-15 హైదరాబాదు ఎవరె, 7-30 సంగీతోత్సవం, 8-55 హైదరాబాద్ ఎ వరె, 9-15 ఫోకస్, 9-30 హైదరాబాద్ ఎ వరె, 11-05 ప్రసార సమాప్తి.

హైదరాబాద్-సి

245 9 మీ (1220 కిలోసై)

వివిధ భారతి

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరం, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని: 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ 7-30 పాలవెల్లి క్విస్ 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 అన్నవరపు రామస్వామి వయొలిన్.

12-30 కార్మికులకార్యక్రమము, 1-00 తరుణభారతి 1-30 అం-వా, 1-40 హిం-వా, 1-50 తె-వా.

సా॥ 5-30 స్థానిక వార్తలు, 5-35 లలిత సంగీతం పద్యపఠనం, 6-00 అం-వా, 6-05 వాద్య బృందం, 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 వస్తుశాంతం, 6-30 వ్యావసాయిక విషయాలు 7-00 తె-వా, 7-15 హైదరాబాదు వరె, 7-30 సంగీతోత్సవం, 8-30 రేడియోమ్యూస్‌రిల్ 8-45 లలిత సంగీతం 8-55 టాపిక్ ఫర్ టుడే, 9-00 అం-వా, 9-15 ఫోకస్, 9-25 విరామ సంగీతం, 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము ఎ. కానన్ 11-00 అం-వా, 11-05 ప్రసార సమాప్తి.

ఆఫ్రికా దేశాల్లో చైనా ప్రాపకం వృద్ధి కాలేదు

మీర్ అహ్మదలీఖాన్ పర్యటనానుభవాలు

హైదరాబాద్, డిసెంబరు 23

రాజ్యసభ సభ్యుడు మీర్ అహ్మద్ అలీఖాన్ తన సుహృద్భావ పర్యటన పూర్తి చేసుకొని తిరిగివచ్చారు. చైనా ఎంత తీవ్రప్రయత్నం చేసినప్పటికీ ఆఫ్రికా దేశాలలో తన ప్రాపకము వృద్ధిచేసుకోలేక పోతున్నదని, ఆఫ్రికా దేశస్థులు వారి పక్షుత్వాలు చైనీయుల విస్తార ప్రచారాన్ని ఏ మాత్రమూ విశ్వసించడములేదని ఆయన తన పర్యటన వాస్తవాలను వివరిస్తూ తెలిపారు.

అహ్మదలీఖాన్ భారతీయపార్లమెంటరీ సభ్యుల సౌహార్ద పర్యటనబృందం సభ్యుడుగా ఘానా, లైబీరియా, సియెరాలోన్, నైజీరియా మొదలగు ఆఫ్రికా దేశాలను పర్యటించి ఢిల్లీ, అలిఘర్ మీదుగా నిన్న హైదరాబాదు చేరారు.

అహ్మదలీఖాన్ తనపర్యటన విశేషాలు తెలుపుతూ ఆయన సందర్శించిన అన్ని ఆఫ్రికా దేశాల ప్రభుత్వాలకు, ప్రజలకు ఇండియా పట్ల భారతీయుల పట్ల సదభిప్రాయాలు కలవని వారికి మహాత్మాగాంధి, జవహర్‌లాల్ నెహ్రూ అంటే ఎనలేని ప్రేమ భక్తి ఉన్నాయనీ తెలియజేశారు. గాంధి, నెహ్రూలు తమకు కూడా నాయకులని అక్కడి ప్రజలు పరిగణిస్తారు. మహాత్మా గాంధి ప్రవచించిన తన ప్రజాసేవ ఆఫ్రికాలో పే ప్రచారంలోచారని, ఇది ఆఫ్రికా దేశాలలో గొప్ప పరిణామాలకు దారి తీసిందని వారుగుర్తించి ప్రశంసిస్తారని కూడా మీరహ్మదలీఖాన్ అన్నారు.

కాశ్మీరు విషయములో ఇండియా విధానాన్ని ఆఫ్రికా దేశాలవారు సమర్థిస్తారు కాని తమ అభిప్రాయాన్ని మాత్రం వెల్లడి చేయడము లేదు ఇండియా - పాకిస్తాన్ లుకలసి వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకొని స్నేహభావంతో మెలగాలని ఆఫ్రికా రాజ్యాలు వాంఛిస్తున్నాయి అని మీరహ్మదలీఖాన్ పేర్కొన్నారు.

నైజీరియాకు నెహ్రూ ఒక దఫా వెళ్లారు. అప్పటి జనులకు ఆయనఎడల అమితభక్తి మర్యాదలు ఏర్పడ్డాయి. అక్కడి కోట్ల ప్రజలలో 60 శాతం ముస్లింలు వీరందరికీ భారత దేశమన్నమూ, భారతీయులన్నమూ అపరిమిత ప్రేమ అని కూడా మీరహ్మదలీఖాన్ తెలిపారు.

ఆఫ్రికా దేశాలలోని మహిళలు కూడా దేశాభ్యుదయానికి పురుషులతో సమానముగా బాధ్యతలను వహిస్తున్నారని ఆయన చెప్పారు.

ఆఫ్రికా దేశాలలో ఉంటున్న భారతీయులు సైన్యము నౌకాశాఖ, వ్యాపారం మొదలగు అన్ని రంగాల్లో ఉన్నారని నైజీరియాలో నౌకా విభాగంలో శ్రీ వెంకటరెడ్డి అను ఒక భారతీయుడు లెఫ్టినెంట్ కమాండింగ్ అఫీసరుగాఉన్నాడని ఆయన అన్నారు.

సమకాలీన అభ్యుదయ చిత్రకారులకళాఖండాల ప్రదర్శన

నేడేసాలార్‌జంగ్ మ్యూజియంలో గవర్నర్ చే ప్రారంభోత్సవము

హైదరాబాద్, డిసెంబర్ 23

ఆంధ్రప్రదేశ్ సమకాలీన అభ్యుదయ చిత్రకారుల కళాఖండాల ప్రదర్శనకు రాష్ట్రగవర్నరు శ్రీ పట్టంతానుపిళ్ళై ఈనెల 24 వ తేదీ సాలార్‌జంగ్ మ్యూజియంలో ప్రారంభోత్సవం జరుపుతారు. సాలార్‌జంగ్ మ్యూజియం డైరెక్టరు శ్రీ వి. డి. కృష్ణస్వామి ఈ ప్రదర్శన ముఖ్యాంశములను విన్న పత్రికావిలేఖరులకు వివరీకరిస్తూ ఇట్టికళ సాలార్‌జంగ్ మ్యూజియం ప్రదర్శించడము ఇది మూడోదఫా అని చెప్పారు.

ఈ ప్రదర్శనలో 27 గురు రాష్ట్ర చిత్రకారులు రచించిన 67 కళాఖండాలున్నాయని, ఈ ప్రదర్శనవల్ల స్థానిక కళాకారుల శక్తిసామర్థ్యాలు నిపుణత ప్రజలకు సహాయం చేసేందుకు ఒక అవకాశమేర్పడుతున్నదని ఆయన అన్నారు. స్థానిక, బయటి కళాకారులకు ప్రోత్సాహమిచ్చుదృష్ట్యాసాలార్‌జంగ్ మ్యూజియం బోర్డువారుసాలార్‌జంగ్ వారసులు సమైక్యంగా ప్రతి సంవత్సరము చిత్రకారులలో మొదటి బహుమతి పొందినవారికి పారితోషికతపత్రము తదితరులకు వారి చిత్రములను ప్రశంసించినట్లుగాపారితోషికాలుఅందజేస్తే బాగుంటుందని ఆయన సూచించారు.

జాతీయ ప్రాముఖ్యత పొందిన సాలార్‌జంగ్ మ్యూజియంవారు స్థానిక చిత్రకారులకళాఖండాలను కొనుగోలు చేసి మ్యూజియంలో ప్రదర్శింప జేస్తున్నారని, ఈ సంవత్సరం 10,000 రూపాయలు విలువగల చిత్రాలను కొనుగోలు చేశామనీ ఆయన తెలియజేశారు.

ఒక నెలరోజుల లోపుగా మ్యూజియంవారు ఇంతవరకు ఈవిధంగాకొనుగోలు చేసిన చిత్రాలను ప్రదర్శించే ఏర్పాట్లు చేస్తున్నట్లు కూడా ఆయన చెప్పారు.

అఫ్‌జల్ గంజి వంతెనవద్ద కొత్తగా నిర్మింపబడుతున్నమ్యూజియం కొత్త భవనం 1966 సంవత్సరం జూన్ కు పూర్తికాగలదని, ఈ భవనానికి కేంద్ర ప్రభుత్వము ఒక కోటి రూపాయలు అంచనా వేసింది కాని ఇంతవరకు 42 లక్షల రూపాయలు మాత్రము వ్యయము చేయబడిందని, కేంద్ర ప్రభుత్వ సాగ్దానం ప్రకారమే ప్రదర్శము అందితేనే అంతకంటే పూర్వమే ఈభవనం పూర్తికావచ్చునని శ్రీకృష్ణస్వామి అన్నారు.

మ్యూజియం కళాఖండాలనుకొన్ని ఎంపికచేసి సంచారకళాకారులపై గ్రామీణ ప్రాంతాలకు కూడా తీసికొని పోవాలన్న సూచన తేగా ఈవిషయమైతీవ్ర పరిశీలన జరుగుతున్నదని ఆయన జవాబిచ్చారు. ఈ పథకం నిమిత్తం దాదాపు లక్ష రూపాయలు వ్యయముచేయవలసి ఉంటుందని, ప్రస్తుత క్లిష్టపరిస్థితులలో దీనికింత వ్యయము చేయడమంతసమంజసం కాదనీ, అయినను పూనామ్యూజియంల కేంద్ర సలహా సంస్థ కాలోపు జనవరి నెల 6, 7 తేదీలలో కేంద్ర విద్యాశాఖామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా అధ్యక్షతన సమావేశమైనప్పుడు మ్యూజియంలను సంచారకళాకారులపై గ్రామీణ ప్రాంతాలకు తీసికొనిపోవు విషయం పరిశీలిస్తారనిఆయనఅన్నారు.

స్థానిక అధికారులు మ్యూజియము ప్రవేశ టిక్కెట్లపై అమ్మకపు పన్ను, వినోద పన్ను కోరుతున్నారని శ్రీ కృష్ణస్వామి తెలియజేశారు.

ఇతర దేశాలలో కూడా మ్యూజియంలమంది అమ్మకపు పన్ను వినోద పన్ను వసూలు చేస్తున్నారని, ఇటీవల యు.యన్. యు.యస్. సి. ఓ. వారు కూడా అంతర్జాతీయ మ్యూజియములన్ని వినోదం పన్ను, అమ్మకం పన్ను నుండి మినహాయింపబడాలని ఒకతీర్మానం చేసిందని ఆయన తెలియజేశారు.

ప్రాంతీయభాషాపత్రికలు ప్రజల సమస్యలకు అధిక ప్రాధాన్యంఇవ్వాలి

ప్రొ. యాబ్లొంకి సూచన

హైదరాబాదు, డిసెం 23

ప్రపంచం రోజురోజుకి క్లిష్టంగా మారిపోతున్నందువల్ల పత్రికారచయితల వృత్తి కూడా కష్టతరమై పోతున్నదని, ప్రతిదేశంలో కూడా ప్రస్తుతం ఉన్నత శిక్షణపొందిన పత్రికారచయితల అవసరముందని చెక్కుడ ప్రసంగిస్తూ ప్రొఫెసర్ జెన్ యాబ్లొంకి వక్కాణించారు. ప్రస్తుతం ఉస్మానియాయూనివర్సిటీ జర్నలిజంశాఖలో యాబ్లొంకి ఫుల్ టైమ్ విజిటింగు లెక్చరర్‌గా పని చేస్తున్నారు. నిన్న ఇక్కడ ప్రెస్‌క్లబ్‌లో పత్రికారచయితల సమక్షంలో ఆయన ప్రసంగించారు.

ఆయన అమెరికాలో ముప్పది సంవత్సరాలనుండి జర్నలిజం ఉపాధ్యాయులుగా అనుభవాన్ని గడించి వున్నారు. ఆ అనుభవంతో మాట్లాడుతూ భారతదేశంలో కూడా పత్రికల ఉన్నత ప్రమాణాలను పెంపొందించాలంటే, వాటికి ఉత్తమ శిక్షణ పొందిన జర్నలిస్టుల అవసరముంటుందని యన చెప్పారు.

భారతదేశం గత 25 సంవత్సరాల్లో పత్రికా రచన శిక్షణలో సంతృప్తికరమయిన అభివృద్ధిని సాధించినా అది ఇంకా శైశవావస్థలో నేఉందని ఆయన అభిప్రాయం వెలిబుచ్చారు.

భారతదేశంలోని పత్రికలు స్వాతంత్ర్యం రాకపూర్వం లాగానే ఇప్పుడు కూడా రాజకీయ పార్టీలకే అధికంగా స్థానాన్ని వెచ్చిస్తున్నాయి. ఈ పత్రికలు ప్రజల ఆర్థిక సాంఘిక సాంస్కృతిక సమస్యలకు ప్రాముఖ్యతఇవ్వాలి, భవిష్యత్తులో ఈదేశంలోని స్థానికపత్రికలకు, ప్రాంతీయ భాషల పత్రికలకు ప్రముఖస్థానం ఉంటుంది. అందువలన స్థానికంగా వెలువడే ప్రాంతీయభాషా పత్రికలు పెద్ద పత్రికలకు పోటీకరం కార్యన్ కాపీగా తయారుకాకూడదని ప్రొ. యాబ్లొంకి హెచ్చరించారు.

జాతీయ పత్రికలు దేశంలోని శాస్త్రీయ విజ్ఞానం సాధిస్తున్న అభివృద్ధికి సంబంధించిన వార్తలను అంతగా ప్రాధాన్యతనిస్తూ వచ్చినందుకు ఆయన తన ఆశ్చర్యాన్ని వెలిబుచ్చారు. భారతదేశముకూడా వైజ్ఞానిక రంగములో ఎంతో ప్రగతిని సాధించినా పత్రికలు వాటిపట్ల శ్రద్ధ వహించడములేదు ఇక మారుతున్న పరిస్థితుల కనుగుణముగా పత్రికాధ్యక్షులు తాము తీరంగం గురించి పత్రికల్లో ప్రాస్తు న్నారో ఆయారంగాల గురించి తగినంత పరిజ్ఞానాన్ని సంపాదించి ఉండడము అవసరమని ఆయన ఉద్బోధించారు.

ముందున్న ముసళ్ళ పండుగను

(మొదటిపేజి తరువాయి)

సమర చరిత్రలోని రక్తాక్షరని లిఖితం కాదగిన నేతాజీ చరిత్ర ఒక స్వర్ణాధ్యాయం అని ప్రధాని శ్రీ శాస్త్రి అభినుతించారు.

నేడావిష్కరింపబడిన నేతాజీ విగ్రహం ప్రజలకు ప్రగతి మార్గంలో స్ఫూర్తిదాయకం కాగలదని ప్రధాని అభిప్రాయపడ్డారు.

ప్రధాని శ్రీ శాస్త్రి నేటి ఉదయం రంగూన్ నుండి కలకత్తా చేరారు. వచ్చిన ఒక గంటలోపునే ఆయన నేతాజీ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పశ్చిమబెంగాల్ గవర్నర్ శ్రీమతి పద్మజానాయుడు, ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్‌లు ఆయనవెంట వచ్చారు.

నేతాజీ విగ్రహం 32 అడుగుల ఎత్తున ఉంది. పూర్తి సైనిక యూనిఫారములో ఉన్న నేతాజీ మూర్తి అక్కడ ప్రతిష్ఠితమైంది. ప్రధాని ఆ విగ్రహాన్ని ఆవిష్కరించగానే అక్కడ చేరిన అశేషజనం హర్షధ్వనులు కావిస్తూ "నేతాజీకిజై" అని నినాదాలు చేశారు- 80 నిమిషాల తన ప్రసంగానంతరం ప్రధాని స్వయంగా కానే ప్రజలచే కైకొట్టించారు.

పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ ప్రసంగిస్తూ ఈగడ్డు పరిస్థితుల్లో నేతాజీ జీవితఘట్టాలు మనకు స్ఫూర్తిప్రదంకాగలవన్నారు. ఆయన దృఢచిత్తాన్ని స్వాతంత్ర్య పిపాసను స్మరిస్తూ దేశైక్యత, సంఘటితత్వాలను మనం పోషించుకోవాలి. ఇది మనం చేయగలిగితే నేతాజీ మన నిజమయిన నాయకుడని ప్రపంచమే గుర్తించగలదు అని శ్రీ సేన్ అన్నారు.

ఈ సాయంత్రం ప్రధాని శ్రీ శాస్త్రి శాంతినికేతన్‌కు పయనమై వెళ్లారు.

మ్యూజియం లాభముకొరకుద్దేశింపబడిన వాణిజ్యసంస్థ కాదని, ఈమ్యూజియములో టిక్కెట్ల అమ్మకములు, తదితర ఫోటోల అమ్మకమువల్ల ఆదాయము 8 లక్షలరూపాయలుమాత్రమే నని, కాని ఈ మ్యూజియం సంవత్సర వ్యయం 10 లక్షల రూపాయలని, ఈ తక్కు కేంద్ర ప్రభుత్వం భరిస్తున్నదని ఆయన తెలియజేశారు.

డిసెంబర్ 28న నగరానికి

శ్రీ బాబ్ రాజ్ వ్యాస్ రాక

హైదరాబాద్, డిసెంబర్ 23

అఖిలభారత జనసంఘం అధ్యక్షులు శ్రీ బాబ్ రాజ్ వ్యాస్ ఆంధ్రప్రదేశ్‌లో 8 రోజులపాటు పర్యటిస్తున్న సందర్భములో డిసెంబర్ 28న అనంతపూర్ నుండి హైదరాబాద్‌కు వస్తారు. రాజధానిలో వారు రెండు రోజులపాటు ఉంటారు. జనసంఘం కార్యకర్తలనమావేశములో, మహిళలసమావేశములో బహిరంగసభలో ఆయనఉపన్యసిస్తారు.

శ్రీ వ్యాస్‌కు ఘన స్వాగతము ఇవ్వడానికి నగరములోని జనసంఘం వారు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఉస్మానియా యూనివర్సిటీ జర్నలిజం శాఖాధిపతి ప్రొఫెసర్ యస్.ఎ. గోవిందరాజన్ కూడా ఈ సమావేశానికి హాజరైనారు.

నేటినుండి ప్రారంభం

హుస్సేన్ సాగర్‌లో

జలసుందరి, జలరమణి

పడవలలో విహారం

పబ్లిక్ వర్క్స్ శాఖా మంత్రి

శ్రీ టి. వి. రాఘవులు గారు

మధ్యాహ్నం ఒంటి గంటకు

ప్రారంభోత్సవం చేయడానికి

దయతో అంగీకరించారు.

టిక్కెట్లు మత్స్యశాఖవద్ద దొరుకును

ఒక్కరికి 25 పైసలు.

టి. రామచంద్రరావు,

డైరెక్టరు

సమాచార, పౌర సంబంధశాఖ

ఆంధ్రప్రదేశ్.

నేడే సా॥ 2-30కు మ్యాట్నీతో ప్రారంభం

(మామూలు ఆటలు)

పదవశాఖం మరువరాని మహత్తరగాథా చిత్రం.

కమల్ టాకీస్- హైదరాబాద్

"దేవదాస్" (కొత్తప్రింటు తెలుగు)

తా: ఎ. నాగేశ్వరరావు, ఆర్. నాగేశ్వరరావు, ఎస్. వి. రంగారావు, సావిత్రి, లలిత.

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

-ఉదయశ్రీ విడుదల

నేటినుండి సా॥ 3-00 మ్యాట్నీతో విడుదల

చిత్రాలయాస్ శ్రీధర్ వారి:

దిల్-ఏక్-మందిర్

(కొత్త కాపీ)

ఆషా టాకీస్-పాతిబండ, హైదరాబాద్

ఆటలు: 3-00, 6-30, 9-30

50వ సోలో రోజు

ఆఖరివారం

సాగర్-హైదరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

6వ సంయుక్త వారం

వయసావాందకరమైన హెలెన్ నృత్యాలతో అడుగడుగునా అనుమానాస్పదములగొల్పే అసమాన గాథా చిత్రం

ఎన్. ఎన్. సిప్పీస్:

* గుమ్నామ్ *

(ఈస్టుమన్ కలర్) (వయోజనులకు మాత్రమే)

తా॥ నందా, మనోజ్, మహమూద్, ప్రాణ్, హెలెన్, ధుమల్, తరుణ్‌బోస్, మన్‌మోహన్, హీరాలాల్, లక్ష్మీఛాయ, మదన్‌పురి

దర్శకత్వం: రాజా నవాతే

సంగీతం: శంకర్ జైకిషన్

నౌరంగ్-హైదరాబాద్ ప్యారడైజ్-సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30

మరియు రీగల్-బారంగాబాద్ రమేష్-నిజామాబాద్

—విజయ రిలీజ్

8వ సంయుక్త వారం

అమర్ జ్యోతి మూవీస్ మద్రాస్ సమర్పించు:

* రిష్తేనాతే *

(సిల్వర్ జూబ్లీ, సౌత్ ఇండియా పిక్చర్ నుండి కాపీ చేయబడినది)

కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం: కె. ఎస్. గోపాలకృష్ణన్

సంగీతం: మదన్ మోహన్

తా॥ నూతన్, రాజకుమార్, జమున, అమిత, నజీర్ హుసేన్, ధుమల్, కన్హయలాల్, డేవిడ్.

ప్రభాత్ హైదరాబాద్ మనోహర్ సికింద్రాబాద్

రోజు 3 ఆటలు: 3-15, 6-15, 9-30

మరియు

ఫిరోజ్ మహల్ పర్భణి	గుల్జార్ మీరజ్	శారద నాందేడ్

Edited printed and published by N. Northam a Reddy M.A. for the Golkonda Publications Ltd. Golkonda printingpress Hyderabad A.P.